# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 12, డిసెంబర్ 2024 16 పేజీలు




## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలి




16లో.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



- ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు
- యాప్ ఓకే చేస్తేనే ఇల్లు మంజూరు
- ప్రజాపాలనలో దరఖాస్తుల ఆధారంగానే పరిశీలన
- ప్రారంభమైన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

2 లో..

# ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు

కొనరావుపేట, ప్రభాతవార్త : కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరువాత ప్రజా పాలనలో లబ్ధిదారులు అడిగిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారు. ఇంకా పేదలు మిగిలుంటే తరువాత ఎంపిక చేస్తామని చెప్తున్నారు. నిరుపేదలయ్యి ఉండి గతంలో ఇంటి నిర్మాణం కోసం సహకారం తీసుకోకుంటేనే ఇప్పుడు ఎంపిక చేయబడుతారు. ఇల్లు నిర్మాణంలో ఉన్న, రేషన్ కార్డు లేని వారిని యాప్ తిరస్కరిస్తుందని తెలియడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నుంచి ఎంపిక చేయబడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అర్హులైన ప్రతీ ఒక్కరికి లబ్ధి...

2 లో..

# ఆగని రేషన్ బియ్యం దందా

### రాత్రికి రాత్రే డిసిఎం వ్యాన్లు, బొలెరో వాహనాల ద్వారా మిల్లర్లకు అమ్మకం

ఎండపల్లి, ప్రభాతవార్త : మండలంలో రేషన్ బియ్యం దందా ఆగడం లేదు,అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలియాస్తూనే ఉన్నారు, పేద, మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. తొలుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1,2 కిలో బియ్యం పంపిణీ చేసిన , ఆ తర్వాత కరోనా కష్టకాలం నుంచి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నది. పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం మండల వ్యాప్తంగా పక్కదారి పడుతున్నాయి. రేషన్ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో ఈ పాస్, బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా ఫలితం లేకుండా పోయింది.

## కొల్వాయి సహకార సంఘంలో భారీ అవినీతి జరిగిందా..?

- సంఘంపై వచ్చే డబ్బులని స్వాహా చేస్తున్న వారెవరు..?
- యువరైతు ఆరోపణలు నిజామేనా ..?
- నిజానిజాలు ఏంటనేది అధికారులే తేల్చాలంటున్న రైతులు

ప్రభాతవార్త బీర్పూర్ : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని కొల్వాయి సహకార సంఘంలో భారీ అవినీతి జరిగిందని, తాళ్ళ ధర్మారం గ్రామానికి చెందిన యువరైతు ఎలుమ మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తన వేదనను తెలియజ స్తున్నారు. వివరాల్లోకి వెళితే తాళ్ల ధర్మారం గ్రామంలో వడ్లబీటిలో వర్షం కొట్టిందంటే వడ్ల బీట్ అంత వర్షం నీరు చేరుతుందని వర్షం నీరు నిలవకుండా ఉండటానికి కనీసం...




16లో..

## కస్తూరిబా గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అస్వస్థత

### పాఠశాలను సందర్శించిన అధికారులు

సారంగాపూర్ ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలో చలి తీవ్రతతో ,రక్త హీనత , వాతావరణము లో మార్పుల వల్ల ఆరుగురు విద్యా ర్థినులు అస్వస్థత గుర య్యారు. చలికి వణుకుతుండగా స్కూల్ సిబ్బంది వీరిని చికిత్స నిమిత్తం 108 ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు., వైద్యాధికారులు మాట్లా డుతూ ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడానే ఉందని అన్నారు పాఠశాల పరిసర ప్రాంతాలను,వంట గదినీ వేరువేరుగా ,జిల్లా అధికారులు ,జిల్లా విద్యాధికారి రామ్, జిల్లా సంక్షేమ శాఖ...



16లో..

# ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు

మొదటి పేజి తరువాయి..

చేకూరేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరుతున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సోమవారం నుంచి ప్రారంభం అయ్యింది. ఇప్పటికే ఎంపిడిఓలు, ఇతర ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందితో సమావేశం అయ్యి దిశా నిర్దేశం చేశారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకూడదని చెబుతున్న, క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ నాయకుల ప్రమేయంతో రాజకీయ రంగు పలుముకుంటుందని ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. లబ్ధిదారుల ఎంపిక సమయంలో గ్యాస్, కరెంట్ బిల్లు, ఫించన్ కార్డు, ఆధార్ కార్డు తదితర వాటిని ప్రామాణికంగా చేసే అవకాశాలున్నాయి. మహిళలనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు. మహిళలు పెద్ద వారు లేని సమయంలో రెండో అవకాశం చెప్పలేదు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని తెల్ల రేషన్ కార్డు ద్వారా గుర్తిస్తారు. మొదటి పుట్టుకతో వికలాంగులైన వారిని ఎంపిక చేస్తారు. వీరికి సదరన్ పత్రం గ్రామ వాసి అయ్యి ఉండాలి. అప్పుడే పంచాయతీ సెక్రటరీ దగ్గర ఉన్న యాప్ ఓపెన్ అయ్యి అర్హులను తేల్చుతుంది. తన దగ్గర ఉన్న యాప్ ద్వారా పంచాయతీ సెక్రటరీ అర్హులను గుర్తించి పై అధికారులకు నివేదిక ఇస్తారు. మొదట ఇల్లు గోడలు, ఆ తర్వాత లోపల గదుల నిర్మాణంపై కప్పు వంటివి ఫొటోలు తీసి రికార్డు చేస్తారు. అన్ని నిబంధనలు పూర్తయిన తర్వాతనే యాప్ అర్హులను ఎంపిక చేస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారని సమాచారం. మండలానికి సుమారు 1500 ఇండ్లు అవసరం ఉంటుందని తెలిపారు. మండలానికి ప్రభుత్వం ఇచ్చే 500 ఇండ్లు ఏమూలాకు సరిపోయేలా లేవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### సొంతింటి కోసం ఎదురు చూసిన ఫలితం లేదు

### గంగుల లక్ష్మిరాజం, కూలీ

నేను అప్పు చేసి ఒక గదిని నిర్మించుకున్నాను. తెలంగాణ ప్రభుత్వం యాప్ పేరుతో మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాలకు తాళ లేక పైన రేకులు వేసుకుంటే ఇప్పుడు యాప్ ఆ రేకులు ఉంటే ఇల్లు లేకుండా చేస్తుందంట.

### లబ్ధిదారుల ఎంపికలో సహకరించాలి

### శంకర్ రెడ్డి, ఎంపిడిఓ, కొనరావుపేట

సోమవారం నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక మొదలయ్యింది. నిజమైన లబ్ధిదారుల ఎంపిక విసయంలో నిజాలు చెప్పి అధికారులకు సహకరించాలి. నిజా నిజాలు చెప్పి నిజమైన లబ్ధిదారుల ఎంపికకు సహకరించాలి.

# ఆగని రేషన్ బియ్యం దందా

మొదటి పేజి తరువాయి..

రాత్రికి రాత్రే డిసిఎం వ్యాన్లు, బొలెరో వాహనాల ద్వారా మిల్లర్ల కు అమ్మకం రేషన్ బియ్యం పంపిణీ చేసే సమయంలో దళారులు ఉదయాన్నే ఇంటింటికీ తిరిగి బియ్యం, బియ్యం అంటూ ఆటోలలో అరుపులతో వస్తూ సేకరించి ,తక్కువ మొత్తంలో రూ.10 నుండి, కొనుగోలు చేసి ఎక్కువ మొత్తం లో అమ్మడానికి, మండలంలోని రాజారాం పల్లి కేంద్రంగా బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు. రాత్రికి రాత్రే డిసిఎం వ్యాన్లు బొలెరో వాహనాల ద్వారా మిల్లర్ల కు అమ్మి రీసైక్లింగ్ చేస్తున్నట్లు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఈ దందా తో దళారులు లక్షల్లో అక్రమార్జన చేసి తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు అరు కాయలు గా సాగిస్తున్నారు.అలాగే రేషన్ బియ్యం దందాలో లబ్ధిదారుల నుంచే ప్రాథమికంగా తప్పుడు మార్గం ప్రారంభమవుతుందనే వాదనలు వినిపిస్తున్నా, సన్నబియ్యం తినడానికి అలవాటు పడ్డ రేషన్‌కార్డుదారులు తమకు వస్తున్న దొడ్డు బియ్యాన్ని ఇతరులకు విక్రయిస్తున్నారు. దళారులు ప్రతి ఇంటికీ తిరిగి, సుదూర ప్రాంతాలకు రాత్రి పూట రవాణా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే రేషన్ దుకాణాల ఎదుట లబ్ధిదారుల నుంచి నేరుగా కొనుగోలు చేసి తరలిస్తున్నారంటే ఈ దందా ఎలా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. అలాగే కొంత మంది దళారులు బియ్యం కొని స్థానిక రైస్ మిల్లు తో కుమ్మక్కై పి డి ఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికే అమ్ముతున్నరని ఆరోపణలు వినిపిస్తున్నాయి,ప్రతి నెలా రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడం ప్రారంభమైనప్పటి నుంచి దందా మొదలవుతున్నది.ఇక నైన సంబంధిత అధికారులు బియ్యం దందాపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వాసులు కోరుతున్నారు.

# పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి**

**డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్‌లలో గ్రూప్ 2 పరీక్షలు**

**పరీక్షా సమయం ముగిసే వరకు హాల్ విడిచి ఎవరూ బయటికి వెళ్ళవద్దు**

**28 వేల 101 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం**

**గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**





ఖమ్మం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

జిల్లాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అధికారులకు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, గ్రూప్ 2 పరీక్షా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1230 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 530 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు జిల్లాలో మొత్తం 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశామని, ఇద్దరు రీజనల్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో 85 పరీక్షా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య రీజినల్ కోఆర్డినేటర్ 1గా 40 పరీక్షా కేంద్రాలు, ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజకుమార్ రీజనల్ కోఆర్డినేటర్ 2గా 45 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ పని చేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపిడిఓ లను జాయింట్ రూట్ అధికారులుగా, ప్రతి 3 నుంచి 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు తహసీల్దారులను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులుగా నియమించామని అన్నారు.ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డిసెంబర్ 14న పరీక్షల నిర్వహణ పై పరీక్షా కేంద్రాల వారిగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు సమావేశాలు నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 830 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 130 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం సెషన్ లో 930 గంటలకు, మధ్యాహ్నం సెషన్ లో 230 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాల లోనికి ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష కేంద్రాన్ని వదిలి ఎవరూ వెళ్ళకూడదని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి, సకాలంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని, పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైజెస్, జ్యూవెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్, మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని , షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్లు వచ్చాయని, వాటిని సరైన అభ్యర్థులకు అందేలా చూడాలని అన్నారు. పోలీస్ బందోబస్తుతోనే ప్రశ్నా పత్రాల తరలింపు ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవోలు జాయింట్ రూట్ అధికారులుగా వ్యవహరించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఏసీపీ ఎన్. నర్సయ్య, రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి బి. కళావతి బాయి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, రవాణా శాఖ, పోలీస్ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఎంపీడీఓ., తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలి

ఖమ్మం డిసెంబర్ 11, ప్రభాత వార్త :

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన ఘటనలో జర్నలిస్టులు తీవ్ర గాయాలు పాలయ్యారని, దీనికి కారకులైన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆది నారాయణ డిమాండ్ చేశారు. మోహన్ బాబుది ఉన్మాద చర్య అని, ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టియుడ బ్ల్యూజే (టీఎజేఎఫ్) హెచ్143 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో యూనియన్ సభ్యులు కదంతొక్కారు. టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినా రాయణ నేతృత్వంలో నల్ల జెండాల ర్యాలీ నిర్వ హించారు. అహంకారపూరితంగా మోహన్ బా బు చేసిన దాడిని నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి అమరవీరుల స్థూపం మయూరి సెం టర్, పాత బస్టాండ్, మీదుగా జిల్లా పరిషత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెం డాల చేతబూనిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృం దం నాయకులు, జర్నలిస్టు ప్రతినిధులు మోహ న్ బాబును తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అకారణంగా దాడి చేసిన మోహన్ బాబు జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు , రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మోహ న్ బాబు, ఆయన అనుచరులు, సెక్యూరిటీ సిబ్బంది మీద కేసులు నమోదు చేసి , కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.. డౌన్ డౌన్ మోహన్ బాబు.జర్నలిస్టులపై దాడులు సరైనది కాదని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుం డా ఖమ్మం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి చిర్రా రవి, రాష్ట్ర నాయకులు టీన్యూస్ సాంబ శివరావు, అడపాల నాగేందర్ , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్టీవీ ఉదయ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వర్ రావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందలజగదీశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు చక్రవర్తి, జానీ పాషా, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీగోపి, జీవన్ రెడ్డి, సాయి, కొరకొప్పుల రాంబాబు, పిన్ని సత్య నారాయణ,హరీష్, గణేష్, మోహన్, రవి, శ్రీధ ర్, నర్సింహరావు , నల్లమోతు శ్రీనివాస్ , మురళి, పానకాల రావు, రోషి రెడ్డి , సంతోష్, మందుల వెంకటేశ్వర్లు, నాగేష్, మంద వెంకటేశ్వర్లు, రంజాన్ ,మహిళా జర్నలిస్ట్ రోజా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రోడ్డుకడ్డంగా గుంతలు.. పట్టించుకోని అధికారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై గొల్లపల్లి మండలంలోని బి బి రాజు పల్లి అడ్డరోడ్డు వద్ద రోడ్డుకు అడ్డంగా ఏర్పడిన గుంత,శ్రీరాముల పల్లె, గొల్లపల్లి లో ఏర్పడిన గుంతల వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం వందలాది చిన్న, పెద్ద వాహనాలు ప్రయాణించే రోడ్డుపై గుంతల తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడంతో పాటు ,ప్రమాదాల బారిన పడుతున్నారు. గొల్లపల్లి మండలం లో ని మండల కేంద్రం, శ్రీరాముల పల్లె, బీబీ రాజు పల్లె వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై గొల్లపల్లి మండలంలోని బీబీ రాజు పల్లి క్రాసింగ్ వద్ద మిషన్ భగీరథ కోసం రోడ్డు తవ్వి కాంట్రాక్టర్ సరైన విధంగా రోడ్డు పూడ్చకపోవడం తాత్కాలిక మరమ్మత్తులు చేసి వదిలివేయడంతో ప్రస్తుతం ఫిట్ లోతు వరకు గుంత ఏర్పడింది రోడ్డుపై వెళ్తున్న వారికి దగ్గరికి వచ్చే వరకు గుంత ఏర్పడకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. శ్రీరాముల పల్లె, గొల్లపల్లి మండల కేంద్రం లో మిషన్ భగీరథ పైపుల కోసం ప్రధాన రహదారి తవ్వి పూర్తిస్థాయిలో పూడ్చకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు ద్విచక్ర వాహనదారులకైతే అట్టి గుంతల వల్ల వాహనాలు చెడిపోవడంతో పాటు నడుము నొప్పులు వస్తున్నాయని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు అధికారులు స్పందించి ప్రధాన రహదారి గుంతలను శాశ్వతంగా పూడ్చే ఏర్పాటు చేయాలని ద్విచక్ర వాహనదారులు ఇతర వాహనదారులు కోరుతున్నారు

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని జగ్గసాగర్, ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామాల్లో పలు కుల సంఘాల సభ్యులకు ప్రొసీడింగ్ పత్రాలను నర్సింగరావు బుధవారం అందచేశారు. జగ్గాసాగర్ లో ముదిరాజ్ కుల సంఘానికి రూ. 2 లక్షలు, ఆత్మనగర్ గ్రామ వం జరి కుల సంఘానికి రూ. 3 లక్షలు, ఆత్మకూర్ గ్రామం లో మున్నూరు కాపు సంఘానికి రూ. 5 లక్షలు, ముదం సంఘానికి రూ. 2 లక్షల రూపాయల ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాటా డుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని,ఇటీవలే నియోజకవర్గ అభివృద్ధి కొరకు రూ. 4.కోట్ల 64 లక్షల రూపాయలు విడుదల అయినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని, రైతులకు రుణమాఫీ,బోనస్,తదితర పథకాలు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అమలయ్యాయని,అలాగే 50 వేల ఉద్యోగాలు కల్పించిన ఒకే ఒక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సంవత్సర కాలంలోనే ఒక పక్క



సంక్షేమ పథకాలు ఒక పక్క అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మీద ఓర్వలేక బిఆరెస్ నాయకులు అర్ధం పర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. అనంతరం ఆత్మకూర్ గ్రామం లో మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో జువ్వాడి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, దిలీప్ గౌడ్, భూమరెడ్డి, తిరుపతి రెడ్డి, పాలేపు నీల, చిలేవేరి విజయ్ గౌడ్,కానకట్ల శేఖర్, ప్రదీప్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం పై రాజకీయం తగదు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పై రాజకీయం తగదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ల పిలుపుమేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో రూపుదిద్దుకున్న విగ్రహాన్ని మార్చి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలను సాంస్కృతి సాంప్రదాయాలపై మచ్చ తెచ్చేలా విగ్రహాన్ని మార్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బొల్లం రమేష్, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి నక్క శంకరయ్య, గోస్కుల జలంధర్,మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్,ఫాక్స్ చైర్మన్ గందె మాధవరావు, మాజీ ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్, కందుకూరు సత్తయ్య, ఫాక్స్ డైరెక్టర్ కచ్చు కొమురయ్య,యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, కార్మిక శాఖ అధ్యక్షులు సామల వీరస్వామి, నాయకులు మ్యాకల లింగారెడ్డి, భోజనపు శ్రీనివాస్, కందుకూరి చిరంజీవి, గోలి గంగారెడ్డి,కలకోట సత్యం ,బోయపోతు వనిత, బోనగిరి బాగ్య,కొమల్ల జలంధర్,నవ్వ తిరుపతి, పోలాన గంగాధర్,రత్నం,రమేష్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుడి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల రూరల్ మోరపల్లి గ్రామంలో గంగమ్మ గుడి నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద రాధకిషన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు భూమరెడ్డి రాము తదితర నాయకులు గ్రామస్తులు ఉన్నారు

# పంచిత లక్ష్మణ్‌కు బిజెపి నాయకుల ఆర్థిక సాయం

బుగ్గారం ప్రభాతవార్త 11 డిసెంబర్ :



జగిత్యాల జిల్లా బుగ్గారం : మండలం సిరికొండ గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ధర్మపురి నియోజకవర్గ కోకన్వీనర్ పంచిత లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిజెపి నాయకులు కార్యకర్తలు విరాళాలుగా సేకరించిన 34,000/రూపాయల నగదును లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. లక్ష్మణ్ బీజేపీలో చేరిన అనతి కాలంలోనే గ్రామంలో చాలా మంది క్రియాశీల కార్యకర్తలను తయారుచేసి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామం నుండి బీజేపీకి అత్యధిక ఓట్లు వచ్చేవిధంగా కృషి చేశారని ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. లక్ష్మణ్ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మద్దిపెల్లి సత్యమ్, సుంకం ప్రశాంత్, పంచిత ధర్మరాజు, రవీందర్ రెడ్డి, మల్లేష్, సంపత్ రావు, పృథ్వీరాజ్ విలాసాగరపు నందయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులు ఆర్థిక సాయం

బుగ్గారం11 డిసెంబర్ ప్రభాతవార్త

డిసెంబర్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన విలాసాగరపు రవి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు రవి అనారోగ్యంతో ఇటీవలే మరణించడం జరిగింది వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని విషయము తెలుసుకొని గల్ఫ్ సేవా సమితి సభ్యులు వారి కు టుంబానికి 13500 రూపాయలు ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ప రామర్శించారు ఈ కార్యక్రమంలో గల్ఫ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## ఫోర్జరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**- రిమాండ్ కి తరలింపు**

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

భూమిని ఒక వ్యక్తికి అమ్మి అదే భూమిని ఫోర్జరీ డాక్యుమెంట్లు సహాయంతో మరి వ్యక్తికి అమ్మి బెదిరింపులకు పాల్పడిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అశోక్ నగర్ కరీంనగర్ కు చెందినటువంటి బొద్దుల రాం నారాయణ వేములవాడలోని నంది కమాన్ ప్రాంతంలో, సిరిసిల్ల అంబేద్కర్ నగర్ చెందినటువంటి సిరిగిరి రమేష్ దగ్గర 2004 సంవత్సరంలో 200 చదరపు గజాల స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ చేసుకోగా గత నెల రోజుల క్రితం అతను తన ప్లాటు వద్దకు వెళ్లగా సిరిగిరి రమేష్ ఫోర్జరీ డాక్యుమెంట్లు ఉపయోగించి వేరే వారికి తన భూమిని విక్రయించాడని తెలిసిందని, దీని గురించి సిరిగిరి రమేష్ ని ప్రశ్నించగా తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించాడని, అతని ప్లాట్ కావాలంటే తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని బెదిరించాడని తెలిసింది. అతనికి భయపడి బొద్దుల రాంనారాయణ లక్ష రూపాయలు ఇచ్చాడని, మరల మరో 50 వేల రూపాయలు ఇవ్వాలని బెదిరించాడని, లేకుంటే తనని తన కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించాడని, బొద్దుల రాంనారాయణ ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు. సిరిగిరి రమేష్ చేతిలో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే సంబంధించిన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలో అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి. బుధవారం శాంతినగర్ బైపాస్ లో సాయి నగర్ చెందిన కొక్కుల సురేష్ (33)యువకుడు అనుమానస్ప మృతి చెందాడు. తల్లిదండ్రుల వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం నుండి కనబడుటలేదని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గణితంలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గుంటి అనూష అనే విద్యార్థిని మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో పెద్దపల్లి జిల్లా లో మొదటి ర్యాంక్ సాధించడం జరిగింది.ఈ విజయం సాధించినందుకు గుంటి అనూష ను ఎంఈఓ సరస్వతి,శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్

రామగిరి ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని కమాన్ పూర్ విద్యాధికారి విజయకుమార్, ఎంపీడీవో లలిత అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం సీఎం క్రీడలను ప్రారంభించారు. ఇందులో కబడ్డీలో పోటీలు వాలీబాల్ 18 సంవత్సరాల లోపు వారికి నిర్వహించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని గెలుపుగా స్వీకరించి మరింత పోటీ పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ భాస్కర్ ,కమాన్ పూర్, గుండారం పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్ ,బచ్చల భాస్కర్ ,పిఈటి రేణుక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.


# వైభవంగా శ్రీఅయ్యప్ప అష్టాదశ కలశ మహాపడిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి గుట్టపై కొలువైన శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞానసరస్వతీ మాత ఆలయంలో హంపీ పీఠాధిపతి శ్రీ విద్యారణ్యభారతీ స్వామి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ వైదిక నిర్వాహణలో ఆలయన కమిటీ కోశాధికారి జుంబర్తి రమేష్ స్వామి 18వ దీక్షల సందర్భంగా అయ్యప్పస్వామి అష్టాదశ కలశ మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు, దివ్య పదునెట్టాంబడి పూజ జరిపించారు. అనంతరం నారికేళం, ధర్మదండం అందజేశారు. దీక్షాస్వాములు, భక్తుల భజన కీర్తనలు, అయ్యప్పస్వామి శరణుఘోషతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులు ఆలయంలో పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఆలయ ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిముషకవి నాగరాజు, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, చలిగంటి వినోద్‌కుమార్, గౌరవ సలహాదారులు గడ్డం మధు, బట్టు హరికృష్ణ, ముక్కెర చంద్రశేఖర్, గాజెంగి లక్ష్మీపతి, జక్కుల ప్రసాద్, అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం, నేతి శ్రీకాంత్, వాన్నార్ రాజు, కల్లూరి సాయి, కార్యవర్గ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ పట్టణంలోని 3,4వ వార్డుల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను సర్వను పకడ్బందీగా చేయాలని సూచించారు. అనంతరం వార్డు అధికారులకు, సిబ్బందికి తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, ఆర్డీఓ, తహశీల్దార్ కిషన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దత్తజయంతి ఉత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో రెండవ షిర్డీగా పేరుగాంచిన శ్రీసాయిరామ దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో నాల్గవ రోజు ఉదయం 9గంటలకు నిత్య మండపారాధన, పారాయణం, భక్తులచే దత్తాత్రేయ స్వామి, సాయినాథుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక ఫల, పంచామృతాభిషేకాలు, అందరి ఆరోగ్యం కోసం ఆరోగ్య భాస్కరాధిదేవ్ అన్న శాస్త్ర ప్రచారం అరుణ పారాయణం, సౌరహోమం, సూర్యనమస్కారాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కాంతారెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ నియామకం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గా సీనియర్ న్యాయవాది నేరెళ్ళ శంకరయ్య ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సమక్షంలో శంకరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గణేష్ తో కలిసి పలువురు న్యాయవాదులు శంకరయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీరాములు, రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## రైతు వేదికలో రైతులకు అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని పైడిమడుగు గ్రామంలోని రైతు వేదికలో ఆధునిక పద్ధతిలో పసుపు సాగు, కోతానంతర యాజమాన్య పద్ధతులు అనే విషయంపై అవగాహన నిర్వహించారు. ఈ సదస్సులో పసుపు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి.మహేందర్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతిలో పసుపు ఎలా సాగు చేపట్టాలో వివరించగా, శాస్త్రవేత్త శ్రీనివాస్ కోతానంతర యాజమాన్య పద్ధతుల గురించి, జిల్లా ఉద్యాన అధికారి దేవీ ప్రసాద్ పసుపు, ఆయిల్ ఫామ్ పంటలలో సాగు పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి, ఉద్యాన అధికారి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటూ ఎఫ్‌పిఓ చైర్మెన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## సీఎం కప్ ప్రారంభించిన ఎంపీడీవో

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో సీఎం కప్పులో భాగంగా మండల స్థాయి పోటీలను ఎంపీడీవో జి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మరియు ఎంఈఓ వై రమేష్ వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్స్ వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ మండలంలోని క్రీడాకారులు తమ ప్రతిభను కనబరచాలని క్రీడలలో మంచిగా ప్రదర్శించి పెద్దపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటమిలు ముఖ్యం కాదని క్రీడలలో పాల్గొనడం ముఖ్యమని మంచి క్రీడా నైపుణ్యతలు పెంపొందించుకోవాలని క్రీడలలో గెలుపు కోసం ప్రతి క్రీడాకారుడు ప్రయత్నించాలని క్రీడాకారులకు సూచించినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్ స్వామి తో పాటు స్థానిక ఇన్చార్జి హెచ్ఎం భద్రయ్య, పిడిను హరికృష్ణ రాజేందర్ రెడ్డి విష్ణు సదానందం కుమారస్వామి స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై గ్రామాల్లో అవగాహన

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



క్షయ వ్యాధిపై మండలంలోని సాంబయ్య పల్లి గొల్లపల్లి గ్రామాలలో బుధవారం గర్రెపల్లి పిహెచ్చి వైద్యాధికారి అనుదీప్ ఆధ్వర్యంలో గ్రామాలలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి క్షయ వ్యాధి పై అవగాహన, నివారణ గురించి విస్తృత ప్రచారం చేశారు . అనుమానిత వ్యక్తుల నుండి స్ఫూటం శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి సూపర్ వైజర్ వెంకట రెడ్డి, టిబి సూపర్ వైజర్ సురేందర్, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ కళావతి పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని సాయిరాంపుర కాలనీలో గల శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన 28మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం అమెరికా నాసా వారిచే నిర్వహించే స్పేస్‌లో ఎలా జీవించడం అనే ప్రాజెక్ట్ రూపకల్పన చేయనున్నారు. ఇందులో భాగంగా కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ హజరై విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేసి, భవిష్యత్‌లో నూతన ఆవిష్కరణను కనుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుక, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ నాగరాజ్, అకాడమిక్ డీన్ రాజశేఖర్, సిబ్యాచ్ ఇంచార్జి అనీల , నాసా ఇంచార్జి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో గీతా జయంతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు, ప్రముఖ విద్యావేత్త బట్టు హరికృష్ణ, విశ్రాంత కమీషనర్ కుమార స్వామిలు మాట్లాడుతూ భగవద్గీత పుట్టినరోజు పుస్కరించుకొని శ్రీకృష్ణుడు అర్జునునికి హితోపదేశం ఏ విధంగా చేశాడు. కర్మానుసారం బంధుపరివార బంధాలను కర్మలో భాగంగా ఏ విధంగా ముందుకు వెళ్లాలి, ధర్మానికి, అధర్మానికి ఉన్నత తేడాను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, ప్రబంధ కారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, అధ్యాపక బృందం సభ్యులు పాల్గొన్నారు.

కథలాపూర్‌లో...

కథలాపూర్: గీతా జయంతి సందర్భంగా మండలంలోని సిరికొండ గ్రామంలో బుధవారం శ్రీమద్భగవద్గీత గ్రంథాలను బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్‌గౌడ్ విద్యార్థులకు అందజేశారు. ప్రపంచంలోనే ఆదర్శమైన, అత్యుత్తమ, ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీతయని తెలిపారు. ప్రతి ఇంట్లో భగవద్గీత గ్రంథం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గాంధారి శ్రీనివాస్, కాసోజ ప్రతాప్, ప్రశాంత్, బాపుగౌడ్, వీరేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మేడిపల్లి, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆచి నరసింహచారి, ఏలేటి లక్ష్మారెడ్డి, నాగరాజు, నర్సయ్య, రాజరెడ్డి, దామోదర్‌రావు, జలేందర్, దాసరి కృష్ణ, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టభద్రుల శ్రేయస్సు తన ప్రధాన లక్ష్యమని మరియు వారిని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన ప్రధాన ధ్యేయమని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డాక్టర్ వి నరేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా పలు విద్యాసంస్థలను సందర్శించిన సందర్భంగా మాట్లాడారు, పట్టభద్రుల అభివృద్ధికి మూలమని వారికి అన్ని రకాలుగా చేయూత నివ్వడమే ప్రధాన ధ్యేయమని తెలుపుతూ ప్రతి పట్టభద్రుడు సమాజ అభివృద్ధికి చేయూత ఇవ్వాలని మరియు ఆదర్శంగా ఉండే విధంగా ప్రవేట్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత మరియు ఆరోగ్య భీమా కల్పించడానికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ఎజెండా అని చెప్పారు. ముఖ్యంగా పోటీ పరీక్షల ఆశావాహులకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా వారి సౌకర్యం ఆన్లైన్ క్లాసెస్ సైతం ప్రవేశపెట్టి పట్టభద్రుల ఉద్యోగ కల్పనను ఒక ట్రెండ్ ని సృష్టించడంలో సఫలీకృతుల మైనమని హర్షం వ్యక్తం చేస్తూ జగిత్యాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మాథ్స్ టాలెంట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆత్మీయ ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి సేవలు చాలా గొప్ప అని మరియు వారు అందించిన సేవలు చారిత్రాత్మకమైనవి గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వారి రూపొందించిన అంశాలను ప్రాచుర్యంలో తీసుకురావడమే కాకుండా వారు ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించడమే ప్రణాళికగా ముందుకు సాగాలని సూచిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపి వారి సమస్యలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గ దృష్టికి తీసుకెళ్తానని వారు హామీ ఇచ్చారు

## ఇందిరమ్మ ఇండ్లు సర్వే ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన జగిత్యాల జిల్లాలోని వివిధ 18 మండలములలో మరియు 5 మున్సిపాలిటీ గత సంవత్సరం ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేని వారు దరఖాస్తులు 2,02011 రెండు లక్షల రెండు వేయి ల పదకొండు దరఖాస్తులను సర్వే బుధవారం రోజున జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలో ధరూర్ అర్బన్ లోని 9 మరియు 23 వార్డులలో తాటిపెల్లి కథలాపూర్ మండలం సిరికొండ లోని సర్వేని తనిఖీ చేసి సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా అర్హులైన వారిని గుర్తించాలని పకడ్బందీగా గ్రామపంచాయతీలో వారిగా పంచాయతీ సెక్రెటరీ లను మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ల ద్వారా ప్రభుత్వం రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో సర్వేను పూర్తి చేసేందుకు ఈ పథకం ద్వారా, అర్హత గల కుటుంబాలకు ఇల్లు కల్పించే లక్ష్యంతో, సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ రాజేశ్వరరావు జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ కోరుట్ల ఆర్డిఓ జివాకర్ జగిత్యాల మునిసిపల్ కమిషనర్ చిరంజీవి కోరుట్ల మునిసిపల్ కమిషనర్ తిరుపతి ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## అస్వస్థతకు గురైన ఆరుగురు విద్యార్థులు

**చలితో శ్వాస సంబంధిత ఇబ్బందులు పడడంతో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేయడంతో సారంపురం మండలం కస్తూర్బా గాంధీ పాఠశాలలో సంఘటన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తీవ్రచలితో ఆరుగురు కస్తూ ర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు శ్వాసకు సంబంధించిన తీవ్ర ఇబ్బందులు పడగా జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స లు అందజేశారు జగిత్యాల జిల్లాల్లో సారంగా పూర్ మండల కస్తూర్బా గాంధి స్కూల్ లో బుధవారం ఉదయం ఎక్కువ చలి వలన 6 విద్యార్థులు శ్వాస సంబంధిత ఇబ్బంది వలన కళ్ళు తిరుగుతున్నాయని తెలియ జేయగా వారిని ముందస్తుగా జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్స్ అందరూ విద్యార్థుల పరిస్థితి నార్మల్ అని తెలియజేయగా అట్టి ఆరుగురు విద్యార్థులు అందరిని డాక్టర్స్ పరిశీలన నుంచి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇట్టి విషయమై ఆర్ఎంఓ విజయకుమార్ రెడ్డిని వివరణ కోరగా ఆరుగురు విద్యార్థులు ప్రథమ చికిత్సలు అందించామని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నదని ఎలాంటి వాంతులు విరోచనాలు చేసుకోలేదని రేపు ఉదయం కస్తూరి పాఠశాలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు

## పొలాస పశు వైద్య సబ్ సెంటర్‌కు ద్రవ నత్రజని సరఫరా

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త.

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస పశు వైద్య ఉప కేంద్రానికి బుధవారం లిక్విడ్ నైట్రోజన్ ద్రవ నత్రజని సరఫరా చేయడం జరిగింది మేలు జాతి ఆబోతుల వీర్యాన్ని నిలువ ఉంచడానికి ద్రవ నత్రజని ఉపయోగిస్తారని రైతులు గేదలు ఆవులు ఎదకు వచ్చిన వెంటనే సమీప పశువైద్య ఉప కేంద్రాన్ని తరలించి కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లు ఇప్పించాలని స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ రైతులకు విజ్ఞప్తి చేశారు

## చివరి రోజు శ్రీ భవద్గీత శిక్షణ తరగతులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త



రాయికల్ మండల్ ఆలూరులో 9 రోజులుగా జరిగిన శ్రీ భవద్గీత శిక్షణ తరగతులు ఈరోజు ఘనంగా ముగిశాయి. శిక్షణ తరగతులలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ గౌరి శ్రీనివాస్, పంపట్టి రవీందర్, గుడ కందుల వెంకన్న, తవుటు రామచంద్రం, చెట్ల మహేష్, మంచాల రాజేందర్, గ్రామ ప్రజలు, స్కూలు విద్యార్థులు, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాద్ రావులు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక గీతా విద్యాలయ ఆవరణలో ధర్నా పోస్టర్ను ఆవిష్కరించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న 4 డి. ఏ లను వెంటనే విడుదల చేయాలని... ఉద్యోగులు తమ అవసరాలకు దాచుకున్న జిపిఎఫ్ సంపాదిత సెలవుల మొత్తాలు రిటైర్మెంట్ బెన్ఫిట్లు మెడికల్ రియంబర్స్మెంట్ తదితర బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్నాయి అన్నారు ..వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఐల్నేని నరేందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్ జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పాల్గొన్నారు...

# జగిత్యాల వార్త

## భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో బుధవారం గీతా జయంతి సందర్భంగా భారత్ సురక్షా సమితి నాయకులు. శ్రీకృష్ణ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత అంటే ఒక హిందూ ధర్మానికి కాకుండా ప్రపంచానికి ఒక దిక్సూచి లాంటిదని అన్నారు. ధర్మరక్షణ కోసం అర్జునునికి కర్తవ్య బోధ చేసిన శ్రీకృష్ణుడు ప్రపంచానికి గీత ను అందించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠ్యాంశాలలో భగవద్గీత పాఠ్యాంశాన్ని పెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిదిళీ రాజు, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీనాదం, వేముల పోచామళ్లు, నారెందుల శ్రీనివాస్, బాశెట్టి దుబ్బర్నజ, లక్ష్మ రెడ్డి, బండారి మల్లికార్జున్, బోగ దేవన్న, గడసు భూమయ్య, కొత్తకొండ బలాన్న తదితరులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేలకు భారీ స్పందన

**-అధిక సంఖ్యలో పాల్గొన్న నిరుద్యోగ యువత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వృత్తి నైపుణ్యం (స్కిల్ డెవలప్‌మెంట్) పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిచమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో త్రేడ్జ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారం తో జిల్లా కేంద్రం లోని ఏఆర్ ఫంక్షన్ హాల్ నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా ఆన్కలైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న 3200 యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా 58 వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు ఎంపిక చేసిన 1107 మందికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... యువత తలుచుకుంటే సాధించాలేనిదంటూ ఇది లేదు అన్నారు.. యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు. చదువు అనేది ఉద్యోగానికి, పేదరికం అడ్డురాదని పేర్కొన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న ఎంతో మంది వ్యక్తులు పేదరికాన్ని జయించిన వారే అన్నారు. మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమని అన్నారు. జీతం ఎంత వస్తుంది అనే అంశం పైన డిసిషన్ ఉండకూడదని మనకు నచ్చినా, వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో మాత్రమే ఎంపిక చేసుకోవాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు.

# సీసీ కెమెరాలు మాయంపై ప్రజాప్రతినిధుల గొడవ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :
మండలంలోని డబ్బా గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మాయంపై డబ్బా గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధుల మధ్య గొడవ చోటుచేసుకుంది. కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు బుధవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పర్యటించాడు. ఈ సందర్భంగా డబ్బా గ్రామంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలు మాయమైన సంఘటనపై డబ్బా మాజీ ఉపసర్పంచ్ భూస రాజేశ్వర్ ఓ వ్యక్తికి వివరిస్తుండగా ఆ వ్యక్తి అక్కడే పక్కన ఉన్నమాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ ను పిలవడంతో గొడవ మొదలైంది. దీంతో ఇరువురు ప్రజాప్రతినిధులు మాటల యుద్ధంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడే పరిమాణాలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరువురు తీవ్రస్థాయిలో మాటల యుద్ధం మొదలు కావడంతో అక్కడే ఉన్న వ్యక్తులు వీరిని సముదాయించి పక్కకు వెళ్లగొట్టారు. దీంతో డబ్బా గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎల్ ఈ డి మానిటరింగ్ ఏమయ్యాయి అనే ప్రశ్న ప్రజల్లో నెలకొంది. మాయమైన సీసీ కెమెరాలు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

# డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



నేడు ప్రారంభం కానున్న డిగ్రీ ప్రథమ,ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు సంబంధించిన ఫస్ట్,థర్డ్,ఫిఫ్త్ సెమిస్టర్ లకు సంబధించిన పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రిన్సిపాల్ లకు సూచించారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్ లో బుధవారం రోజున స్థానిక ప్రైవేటు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లతో అత్యవసరంగా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, బీ.ఏ, బీ.కాం , బీ.ఎస్సీ ప్రథమ,ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు సంబంధించిన ఫస్ట్, థర్డ్, ఫిఫ్త్ సెమిస్టర్ ల పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నా యని,ఈ పరీక్షలను సక్రమంగా , ప్రశాంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. హాల్ టికెట్లు ఉన్న విద్యార్థులను మాత్రమే పరీక్షలకు అనుమతి ఇస్తామని, ఈ సెమిస్టర్ ల పరీక్షలు విజయవంతం అయ్యేటట్లు చూడాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ లు సంతోష్, డి.రాజు, సాహితి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంగారాం, అరోరా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్, వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవితో పాటు స్థానిక కళాశాల సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవన్న,కళాశాల ఎగ్జామినేషన్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్.ఓ.డి మనోజ్ కుమార్, బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల సహాయ, సహకారాలను అందిస్తామని తెలిపారు

## ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసిన జువ్వాడి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన వడ్డెర కులస్తుల భవన నిర్మాణానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వడ్డెర కులస్తులకు బుధవారం ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేశారు. భవన నిర్మాణానికి ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాం గంగాధర్, వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరింగ్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, రాగుల గణేష్, ధ్యావతి జంగా విజయ్, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :
మండలంలోని వేములకుర్తి గ్రామంలో బుధవారం మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి రాంచందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మొక్కజొన్న పంట సాగు కోరుట్ల డివిజన్ యందు 28460 ఎకరాల విస్తీర్ణంలో అవుతుందని వివరించారు. ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉదృతి ఆశించడం జరుగుతుందాని అన్నారు. కత్తెర పురుగు ఉదృతిని గమనించినట్లయితే వారం నుంచి పది రోజుల లోపు పురుగు ఉనికిని గమనించే లింగాకర్షక బుట్టలు ఒక ఎకరానికి 810 అమర్చుకోవడం వల్ల పురుగు ఉదృతను నివారించవచ్చని సూచించారు. ఈ పురుగు ఉధృత దృశ్య ఇనూమెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి వేప నూనె 5ఎం లేదా క్లోరాంత్రిని ప్రోల్ 80ఎం ఎకరాకి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పిచికారి చేసే ద్రావణం మొక్కజొన్న మొవ్వు సుడులలో పడే విధంగా పచికారి చేయాలి అని సూచించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవళిక, రైతులు పట్నం లక్షణ్, ఎడపల్లి గంగు, ఎడపల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.



## బోరుకు మరమ్మతులు

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:
మెట్‌పల్లి పట్టణంలోని ఆరో వార్డులో గల బోరుబావి కొంతకాలంగా చెడిపోవడంతోటి బీడీ కాలనీవాసులు బుధవారం ఆరో వార్డు కాంగ్రెస్ ఇంచార్జి బుర్ర మహేందర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్చార్జి జువ్వాడ నరసింహారావు తో మాట్లాడి ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరగా వెంటనే మున్సిపల్ కమిషనర్ గారితో చరవాణి లోమాట్లాడి రిబోర్ వేయించాలని ఆదేశాలు జారీ చేయగానే మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి కింది స్థాయి అధికారులకు చెడిపోయిన బోరును రిపేర్ చేయమని చెప్పగానే సిబ్బంది రిపేర్ చేయడం జరిగింది అనంతరం ఆరో వార్డు బీడీ కాలనీవాసులు జువ్వాడి నర్సింగ రావ్ కు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బుర్ర మహేందర్ గౌడ్ ల కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరాటే లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మాల సంఘం, బుద్ధిష్ట్ సొసైటీ సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఆదివారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపెట్ టౌన్ లో జరిగిన 4వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో జె .కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన గోరుమంతుల శ్రీకేష్ కరాటే కటస్ విభాగంలో బంగారు పతకం సాధించి సందర్భంగా మెట్పల్లి ఇందిరానగర్ మాల కుల సంఘ పెద్ద మనుషులు కుల సంఘ సభ్యులు మరియు బుద్దిస్ట్ సొసైటీ సొసైటీ సభ్యులు మరియు ఎస్సీ ఎస్టీ జేఏసీ కోరుట్ల నియోజకవర్గం జేఏసీ సభ్యులు శాలువాతో సన్మానం చేసి అభినందించారు అలగే విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల రాణించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పొట్ట రాజేశ్వర్, సొమిడి రాజయ్య, దయ్యా నందయ్య, నిరటి నరేందర్, దయ్య రఘు, బర్ల సాయన్న,హన్మాండ్లు, బడే లక్ష్మణ్, బాల్క శంకర్, కుల సంఘ సభ్యులు సొసైటీ సభ్యులు జెసి సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# మెట్‌పల్లి వార్త



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్, ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలోని వేంకటేశ్వర స్వామి కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిమ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. నియోజకవర్గంలో మరిన్ని వైద్య సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. శిబిరంలో 456 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసరంగా వైద్యం అవసరం ఉన్న 53 మందిని తదుపరి పరీక్షల నిమిత్తం ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నేరెళ్ళ హేమలత, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, భూస రాజేశ్వర్, రావుల గణేష్, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చిట్యాల భూమారెడ్డి, భూక్య రాజేందర్, ప్రతిమ వైద్య బృందం, ఫౌండేషన్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావుకు జాతరకు ఆహ్వానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో జరిగే బిల్కుల మల్లన్న స్వామి జాతరకు రావాలని కోరుతూ బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావును గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కంఠం దేవన్న, క్యాతం రాజ్ కుమార్, డబ్బా మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

మల్లాపూర్, ప్రభాతవార్త:
మల్లాపూర్ మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా టి యు డబ్ల్యూ జె హెచ్ 143 నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.. అధ్యక్షుడు ముత్యాల రమేష్, ఉపాధ్యక్షుడు ఉ ఊడుగుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి నూనె ఆంజనేయులు, కార్యదర్శి మోర సతీష్, క్యాషియర్ పెంబి మహేష్ , జిల్లా సెక్రటరీగా మల్లాపూర్ మండల సీనియర్ పాత్రికేయుడు రుద్ర రాంప్రసాద్,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షుడు షికారి రామకృష్ణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ హాజరయ్యారు. నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కనుక సంజీవ్, సభ్యులు తోకల ప్రవీణ్ కుమార్, తోకల రాజకుమార్, ఆదరి రాజేందర్, కొత్తపల్లి నరేందర్,ఆకుతోట నరసయ్య, దామెర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

విద్యాశాఖలో సమగ్ర శిక్షా విభాగంలో కాంట్రాక్టు పద్ధతిలో 14 విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మెలో భాగంగా బుధవారం రెండవ రోజు దీక్షా వేదిక వద్ద మహిళా ఉద్యోగినులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేకంగా సమగ్రశిక్షా లో పని చేస్తున్న అందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలని, ప్రతీ ఉద్యోగికి జీవితబీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని అన్నారు.పదవీ విరమణ సమయంలో 25 లక్షలు బెనిఫిట్స్ కింద మంజూరు చేయాలన్నారు.విద్యా శాఖ ఇతర శాఖల్లో



ప్రభుత్వ కొలువుల నియామకాల్లో వేయిటేజీ కల్పించాలని డిమాండ్ చేశారు.




# కార్మికులను నట్టేట ముంచిన సంఘాలు

**- ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

గత పది సంవత్సరాల కాలంలో ఉన్న యూనియన్లు సింగరేణి కార్మికులను నట్టేట ముంచారని ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రటరీ అక్రమ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్ షాప్‌లో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఫిట్ సెక్రటరీ వంగ సురేష్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు గుర్తింపు సంఘంగా గెలిచిన యూనియన్ ఎఐటియుసి పది నెలల కాలంలో ఒక్క అగ్రిమెంటగ్ అయినా చేసుకు న్నారా అని ప్రశ్నించారు. పైరవీలకే పరిమితమై వాళ్ల యూనియన్‌ను నడుపుతు న్నారని ఆరోపించారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఎప్పటికప్పుడు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆర్జీ 2 వర్క్‌షాప్ ఫిట్ కమిటీని ఏరియా ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు. ఫిట్



సెక్రటరీగా వంగ సురేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా నర్సింహ రెడ్డి, శ్యాం గౌడ్, 25 మందితో కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథం గౌడ్, సంపత్ రెడ్డి, కొంగ రవీందర్, బర్ల రవీందర్, బాలయ్య, అనుమ రాయమల్లు, సైదులు, అనిల్, రవీందర్,ప్రవీణ్,రాకేష్, మొగిలి తదిత ులున్నారు.

# నిరుపేద కుటుంబానికి గ్రామస్తుల చేయూత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆత్మహత్య చేసుకున్న గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బుధవారము గ్రామస్తులు చేయూత అందించారు. గ్రామానికి చెందిన షేక్ ముస్తాక్ రెండు రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. షేక్ ముస్తాక్ నిరు పేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ముస్లిం కమ్యూనిటీ సభ్యులు, తమ వంతు ఆర్థిక సాయంగా రూ. 50,900 వేల నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అదిల్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహ కుటుంబానికి చేయూత

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణం వెంకంపేట లోని నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ రౌఫ్ కరీమబీ కుమారుడు మహమ్మద్ నదీమ్ వివాహం సందర్భంగా బుధవారం 50 కిలోల బియ్యం 36 వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అందజేశారు. అనంతరం వరుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం,సిరిగిరి శేఖర్,లింగంపెల్లి దేవయ్య,గోక లక్ష్మీ రాజాం,గెంట్యాల తులసీదాస్,అడిగొప్పుల దేవదాస్,బొల్లి అంబదాస్, బింగి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా విద్యాధికారి రాము**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, సమష్టిగా కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు.గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు రాబోయే వార్షిక పరీక్షలలో విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని కష్టపడి చదవాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక పెద్ద చూపాలని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని డిసెంబర్ నెలలోపు పూర్తిస్థాయి సిలబస్ కంప్లీట్ చేసి రివిజన్ స్టార్ట్ చేయాలని సూచించారు. నెట్ బాల్ పోటీల్లో జాతీయస్థాయికి అర్హత సాధించిన మల్లన్న పేట పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్తిని జాహ్నవి ని అభినందించారు. పాఠశాలకు మొదటిసారి విచ్చేసిన విద్యార్థి గారి రాముకు మండల విద్యాధికారి జమున ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు కొక్కుల రాజేష్ చిప్ప సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి రాజనర్సయ్య పాల్గొన్నారు

# తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల జిల్లా కేంద్రం లో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత పరీక్ష ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి బొల్గం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంచుకొని రాష్ట్ర స్థాయి లో సెలెక్ట్ అయి జిల్లా కు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరమ్ జిల్లా అద్యక్షులు హనుమడులు, ప్రధాన కార్యదర్శి బచ్చు అశోక్. ఉపాధ్యక్షులు పర్శ రాములు, గుగులోత రమేష్, తోట శ్రీనివాస్, సలహాదారులు శ్రీ తిరుమల మనోహర చారి, ఆకునూరి చంద్ర శేఖర్,శ్రీధర్, భాస్కర్,హరి కృష్ణ, ప్రకాష్ పాల్గొన్నారు.

# వెల్గొండ మాల సంఘం అధ్యక్షుడిగా మంత్రి రమేష్

బుగ్గారం ప్రభాత వార్త 11డిసెంబర్:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సూర మల్ల సతీష్ ఆధ్వర్యంలో వెలుగొండ మాల సంఘం అధ్యక్షుడిగా మంత్రి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దాసరి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బేర రాజు, కోశాధికారిగా మంత్రి నరేష్, ప్రచార కార్యదర్శిగా బండ్ర అంజి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాల కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల పై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

మీడియా కవరేజ్ కు వెళ్ళిన పాత్రికేయులపై సినీనటుడు మోహన్ బాబు, వారి అనుచరులు దాడులు చేయడాన్ని జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వొడ్యాల వేణు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వొడ్యాల వేణు మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డ వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి, వారి హక్కులను కాపాడాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సిరిపాక ప్రణయ్

తంగళ్ళపల్లి,డిసెంబర్ 11,ప్రభాత వార్త:



తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సిరిపాక ప్రణయ్ కుమార్ ను క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కంకణాల రాజేష్,ప్రధాన కార్యదర్శిగా బర్లబాలు, కోశాధికారిగా కలకుంట శ్రీనాథ్ రావు,సహాయ కార్యదర్శిగా దాసరి పరశురాములు,సంయుక్త కార్యదర్శిగా బర్ల ఎస్ పాల్ లు నియామకమయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ప్రణయ్ మాట్లాడుతూ విలేకరుల సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మెట్ పల్లి, ప్రభాతవార్త:

గత ప్రభుత్వ హయాంలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఇచ్చారని.. ప్రస్తుతం వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు ఒజ్జెల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి ప్రొసిడింగ్ పత్రాలను పొందిన లబ్ధిదారులకు ప్రథమ స్థానం కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించారు.

# జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



టీవీ9 జర్నలిస్టు పై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. విచక్షణ కోల్పోయి టీవీ 9 జర్నలిస్టు రంజిత్ పై దాడి చేయడం హేయమైన చర్య అని, ఆయన పై తక్షణమే తెలంగాణ రాష్ట్ర డిజిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సినీ నటుడు మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు.

# గ్రూప్2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాత వార్త:**

ఈ నెల 15,16 తేదీల్లో గ్రూప్2 పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గ్రూప్2 పరీక్షకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించబడిన అధికారులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పరీక్ష నిర్వహించే తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అడి షనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థుల గుర్తింపు కార్డులను సరి చూసి పరీక్షకు అనుమతించాలన్నారు. సెంటర్లలో గదుల వివరాలను తెలియజేసే సూచికలను ఏర్పాటు చేయాలని, అన్ని కేంద్రాల్లో వెలుతురు ఉండేలా చూడాలని ఆదేశించారు. విధులు కేటాయించిన సిబ్బంది తమకు కేటాయించిన పని పూర్తవగానే వెంటనే పరీక్ష కేంద్రం నుండి వెళ్లిపోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మానిటరింగ్ అధికారి పవన్ కుమార్, గ్రూప్ 2 పరీక్ష ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.





# ఉపాధి పొందిన దివ్యాంగులు మార్గదర్శిగా నిలవాలి :కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాత వార్త:**

వివిధ రంగాల్లో పలు వృత్తుల్లో రాణిస్తున్న దివ్యాంగులు తోటి దివ్యాంగులకు మార్గదర్శకులుగా నిలవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. "యూత్ ఫర్ జాబ్స్" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని తారక హోటల్ లో బుధవారం నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పిస్తూ ఉపాధి కల్పిస్తున్న యూత్ ఫర్ జాబ్స్ సంస్థ గ్రామాలకు సైతం తమ సేవలను విస్తరించాలని సూచించారు. దివ్యాంగులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి స్థానికంగానే శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పనిచేస్తున్న దివ్యాంగుల ద్వారా ప్రేరణ కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, తద్వారా మరింత మంది దివ్యాంగులు వృత్తి నైపుణ్య శిక్షణలకు హాజరవుతారని సూచించారు. దివ్యాంగుల శాఖ సమన్వయంతో యుడిఐడి కార్డులపై అవగాహన కల్పించడం ఇంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల చదివిన పూర్వ విద్యార్థుల సమాచారం సేకరించి వారికి ఉపాధి మార్గాలు చూపేందుకు సహకరించాలని సూచించారు. పరిశ్రమల శాఖ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులను సమావేశాలకు ఆహ్వానించి దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ద్వారా ఉపాధి పొందిన పలువురు దివ్యాంగుల అభిప్రాయాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, యూత్ ఫర్ జాబ్ ఫౌండర్ మీరా శెన్నయ్, ప్రతినిధులు సమీర్ నాయర్, మధుసూదన్ పాల్గొన్నారు.




# నియంత పాలనకు నిదర్శనమే ఈ మార్పు

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**చిగురుమామిడి, ప్రభాత వార్త**

తెలంగాణ అస్తిత్వ చిహ్నాలను, విగ్రహాలను ప్రజాభిప్రాయం లేకుండా మారుస్తూ అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ బిఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిన్న ముల్కనూరు గ్రామంలో మంగళవారం రోజున తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిలుగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక చేతిలో బతుకమ్మ, మరొక చేతిలో పంట సిరి, శిరమున కిరీట ధారణ, మోమున చిరునవ్వు, రాజసమొలకే నిలకడ, దైవత్వం ఉట్టిపడే కాంతివంతమైన మోము, కరుణ కురిసే నయనాలు, తెలంగాణ ప్రజల దర్పం కనబరిచే ఠీవి, అన్నీ కలగలిసిన అపరంజి తల్లి విగ్రహం ఇదేనని అన్నారు. ఈ రూపాన్ని ప్రజల హృదయాలనుండి పెరికేసే ప్రయత్నం చేస్తున్న ఈ కాంగ్రేస్ ప్రభుత్వం చరిత్రలో అత్యంత దరిద్రమైన ప్రభుత్వంగా మిగిలిపొనున్నదని అన్నారు. చేతిలో బతుకమ్మ లేని తెలంగాణ తల్లి ఏకంగా తెలంగాణ చరిత్ర సంస్కృతి నుండి బతుకమ్మను తొలగించడమే తెలంగాణ ఆత్మగౌరవం, ఆస్తిత్వంలో భవిష్యత్ లో బతుకమ్మ ఉండదు అని చెప్పడమే ఇందుకు సంకేతం అని అన్నారు. రెండు రోజుల కిందట కాంగ్రేస్ పార్టీ ఆవిష్కరించిన తెలంగాణ తల్లి రూపం కేవలం కాంగ్రేస్ పార్టీ తల్లి వలె ఉందని గతంలో ఉన్నటువంటి తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ఏడాది పాలన అని విజయోత్సవాలు చేస్తున్నారు కానీ నిజానికి ఏడాది పాలనలో ప్రజలు కోరుకున్న ఎటువంటి మార్పు జరుగలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని,నమ్మించి గొంతుకోసిన కాంగ్రేస్ ప్రభుత్వం మాటలు తప్ప చేసిందేమి లేదని అన్నారు. చరిత్ర నిర్మాణంలో పాల్గొనని వారు మొదట చేయాలనుకునే పని చరిత్రను చెరిపివేయాలనుకోవడం. అది కుదరని పక్షంలో దానిని వక్రీకరించడం ఇప్పుడు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పనులివే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ మాజీ మెంబెర్ సాంబారి కొమురయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, పెసరి రాజేశం,నాయకులు నాగెల్లి రాజిరెడ్డి,మండల నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ,గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి,ఆకవరం మఠం శివప్రసాద్,గీట్ల తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, బోయిని రమేష్, నారాయణ,మాజీ సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం, ముప్పిడి నర్సింహా రెడ్డి, బోయిని శ్రీనివాస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి,సదానందం, సారంపాగణి,నారాయణ, కొమురయ్య పాల్గొన్నారు.



# టాటా ఏస్ ఢీ కొట్టిన ఘటనలో యువకుడి మృతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త**

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామం లో మంగళవారం రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయం లో బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ముందు బైక్ నెంబర్ టీఎస్ 02 ఈఏ 0226 గల దానిని ఎదురుగా వస్తున్న టాటా ఏస్ నెంబర్ టీ ఎస్ 36 టి 1651 గల వాహన డ్రైవర్ కొంకట రాజు అనే వ్యక్తి తన వాహనంను అతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి ఢీ కొట్టడం వలన మోటార్ సైకిల్ నడుపుకుంటూ ఎదురుగా వస్తున్న దరిపల్లి రవి అనే వ్యక్తికి తీవ్ర గాయాలతో కింద పడిపోయాడు. అప్పటికే కాలు నుజ్జు నుజ్జు అయిపోయింది. వెంటనే అంబులెన్స్ సహాయం తో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా మంగళవారం రోజు రాత్రి చికిత్స పొందుతూ బుధవారం రోజున మరణించినట్లు స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి ప్రమాదానికి కారణమైన వాహన డ్రైవర్ కొంకట రాజుతో బాటు టాటా ఏస్ యజమాని కొంకట శ్రీనివాసులపై చర్య తీసుకోవాల్సిందిగా మృతుడి భార్య దరిపల్లి జోష్ణ దరఖాస్తు చేసినందున కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైనదని ఎస్సై బండి రాజేష్ తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యలు కావాలి..

## ఎక్సైజ్ ఎస్ఐలు భారతి, శ్రీకాంత్..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాల నిర్మూలనలో యువకులు, ప్రజలు విద్యార్థులు అందరూ భాగస్వామ్యలు కావాలని ఎక్సైజ్ ఎస్ఐలు, భారతీ , శ్రీకాంత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మానకొండూరు దేవంపల్లి గురుకుల పాఠశాల/ కళాశాల (సి ఓ ఈ) లో కాన్షియస్నెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల పై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాన్షియస్నెన్స్ క్లబ్ లో సభ్యులుగా ముగ్గురు ఉపాధ్యాయులు, ఇద్దరు విద్యార్థులు ఉంటారని, ఏదైనా మాదక ద్రవ్యాల గురుంచి సమాచారం తెలిసిన వెంటనే సమాచారం తెలియజేయాలన్నారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, స్కూల్ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సాయి కిరణ్, రమేష్, మాలతి ఎక్సైజ్ సిబ్బంది రాజేశం, సురేష్ , మనోహర్ , దేవంపల్లి గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు రేనుకుంట బాబు, పేరెంట్ , మొగురం రమేష్, పాల్గొన్నారు.



# తెలంగాణ ఒలంపిక్ సంఘంలో ఉమ్మడి జిల్లా వాసులకు చోటు...

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ ఒలంపిక్ సంఘంలో ఉమ్మడి జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. ఇటీవల హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ఒలంపిక్ సంఘం నూతన కార్య వర్గానికి ఎన్నికలను నిర్వహించారు. బుధవారం హైదరాబాదులో ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ఎన్నికల అధికారి, రిటైర్డ్ హైకోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి జిల్లా నుంచి సంయుక్త కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర జూడో సంగం ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడిగా పెద్దపెల్లి జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ లు పోటీ చేయగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కరీంనగర్ కు చెందిన జనార్దన్ రెడ్డి గత 40 సంవత్సరాలుగా క్రీడారంగంలో తనదైన ముద్రను వేసుకొని క్రీడారంగా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కరాటే జనార్దన్ రెడ్డి గా, జూడో జనార్దన్ రెడ్డి గా రాష్ట్రస్థాయిలో పేరు పొందిన జనార్దన్ రెడ్డి గతంలో తెలంగాణ ఒలంపిక్స్ సంఘానికి కార్యవర్గ సభ్యుడిగా పనిచేయగా ప్రస్తుతం సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. అటు తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఉంటూ జూడోలో రాష్ట్రవ్యాప్తంగా సరికొత్త ప్రణాళికలను తీసుకొస్తూ విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా క్రీడా రంగానికి విశేష కృషిచేసి ఉమ్మడి జిల్లాను తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచేలా తీర్చిదిద్దిన ఘనతను జనార్దన్ రెడ్డి దక్కించుకున్నారు. అదేవిధంగా పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ స్వతహాగా సీనియర్ కోకో క్రీడాకారుడిగా సుమారు పదికి పైగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రజత, కాంస్య పథకాలను సాధించి జిల్లా కీర్తిని జాతీయస్థాయిలో నిలిపారు. కోకోలో తొలి ఫెడరేషన్ కప్ ను ఆడిన ఘనతను దక్కించుకున్న మహేందర్ అంచలంచలుగా జూడోలో పేరుపొంది పెద్దపెల్లి జిల్లాకు జూడో సంఘం కార్యదర్శిగా ఎదిగారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న మహేందర్ తెలంగాణ ఒలంపిక్ సంఘానికి కార్యకర్త





సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. అభినందించిన ఉమ్మడి జిల్లా క్రీడారంగం.... తెలంగాణ ఒలంపిక్ సంఘానికి సంయుక్త కార్యదర్శిగా కరీంనగర్ కు చెందిన గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కార్యకర్త సభ్యుడిగా పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికలకు కావడంతో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, ఉపాధ్యక్షుడు తుమ్మల రమేష్ రెడ్డి కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, వివిధ జిల్లాల డివైస్ ఓలు, వివిధ క్రీడా సంఘాల రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, విద్యా సంస్థల అధినేతలు, క్రీడా సంఘాల చైర్మన్ లు కడారి అనంతరెడ్డి, ఊట్కూరి నరేందర్ రెడ్డి, ఈ ప్రసాద్ రావు, దాసరి శ్రీపాల్ రెడ్డి, రమణారావు మహమ్మద్ కరీం సిహెచ్ సంపత్ రావు, గిన్నె లక్ష్మణ్, వై మహేందర్ రావు, ఎండి యూనిస్ పాషా, ముత్యాల రవీందర్, అంతటి శంకరయ్య, బిట్ర శ్రీనివాస్, గెల్లు మధుకర్ యాదవ్, హర్షం వ్యక్తం చేశారు.

# కరీంనగర్ వార్త

## మహిళా సమాఖ్య భవనానికి శంఖుస్థాపన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి సుడా నిధులు వెచ్చిస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం



ఇరవై రెండవ డివిజన్ పరిధిలోని శివాలయం పక్కన మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లోని పద్నాలుగు వందల మంది మహిళా సమాఖ్య గ్రూపుల మహిళలకు ఉపయోగపడే విధంగా స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ స్థానిక నాయకులు దండి రవీందర్,ముల్కల కవిత సమాఖ్య గ్రూపుల విజ్ఞాపన మేరకు ప్రస్తుతం పది లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.అవి సరిపోకపోతే మరిన్ని నిధులు వెచ్చించయినా భవన నిర్మాణం పూర్తి చేసి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సమైఖ్య సంఘాల అధ్యక్షుడు జానం పేట అంజలి,హాజీరా సుల్తానా,రౌతు లలిత, రాచూరి స్రవంతి,సంధ్యారాణి పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో గీతా జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో భగవద్గీత యొక్క విలువలు, జ్ఞానాన్ని ప్రసాదించే ఒక అద్భుతమైన వేదికగా మారింది. గీతా జయంతి అనగా భగవద్గీత పుట్టినరోజు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి చేసిన జ్ఞాన బోధ, ఇంత మంచి సుదినాన్ని విద్యార్థులు భగవద్గీతలోని శ్లోకాలను సాహిత్యంతో పఠించారు. భగవద్గీత మహత్యాన్ని తెలియజేసే భావోద్వేగమైన నాటికను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భగవద్గీతలోని సందేశాల ప్రాముఖ్యతను అద్భుతంగా వివరిస్తూ జీవనానికి మార్గదర్శకత్వాన్ని చూపించారు. గీతా జయంతి సందర్భంగా జరిగిన ఈ వేడుకలు పిల్లలలో ఆధ్యాత్మికతను, భారతీయ సాంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొని భగవద్గీత పఠనం జీవితానికి ఎంత ముఖ్యమో, అవగాహన పొందారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ బి. రమణ రావు మాట్లాడుతూ భగవద్గీతలోని జ్ఞానము, ధార్మిక విలువలు జీవితానికి మార్గం చూపుతాయన్నారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో జివిఆర్ ...

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు అనుమండ్ల



అనిల్ సోదరి వివాహం బుధవారం వాసర గార్డెన్స్ లో జరిగింది.వివాహ వేడుకలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో గీతా జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాలలో గీతాజయంతి పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు..బుధవారం ఈ వేడుకలను పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అందులో భాగంగా భగవద్గీతలోని శ్లోకాలను విద్యార్థులు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజం పై భగవద్గీత యొక్క ప్రభావం, ఏ ఏ దేశాలు భగవద్గీతను పాఠశాలల్లో పఠించారు. నైతిక విలువలు పతనమొతున్న నేటి సమాజంలో భగవద్గీత యొక్క సారాన్ని, అందులోని నైతిక విలువలను చెప్పిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పవిత్ర గ్రంధాన్ని మన అందరి ఇళ్ళలో ఉండేలా మనమే ఒక నియమం ఏర్పరచుకొని రోజుకో పద్యం చొప్పున పఠించి అందులోని జ్ఞానాన్ని సంపాదించాలన్నారు .పది మందికి నైతిక విలువలను వివరిస్తూ ముందుకు సాగిపోవాలని విధ్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. పోషకులకు శ్రేయోభిలాషులకు గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, హనుమంతరావు, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హైనా దాడిలో గేదె దూడ మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో సోమవారం రోజున అర్ధరాత్రి హైనా దాడిలో గేదె దూడ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గైని చంద్రమోళి అను రైతు సోమవారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద పశువులను పాకలో కట్టి, రోజువారీ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లారు. మంగళవారం వేకువజామున పాలు పితకడానికి వెళ్లిన సదరు రైతు దూడను చూసి గొల్లుమన్నాడు. గుర్తు తెలియని క్రూర మృగం చంపి తిన్న వైనాన్ని చూసి ఖంగుతున్నాడు. చంద్రమోళి ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలపగా, బీట్ ఆఫీసర్ ఎస్ కే సమీనా సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. హైనా దాడి కారణంగానే దూడ మృతి చెందినట్లు బీట్ ఆఫీసర్ ధృవీకరించారు. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, దూడను కోల్పోయిన రైతు చంద్రమోళికి ప్రభుత్వ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ లో సెయింట్ జార్జ్ విద్యార్థులు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల నుంచి ఏడుగురు విద్యార్థులు డిసెంబర్ 7 తేదీ నుండి 9వ తేదీ వరకు గోవాలో యూత్, స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ నిర్వహించినటువంటి ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్ లో పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బహు చక్కగా ఆడి ఫైనల్ ఛాంపియన్షిప్ గెలవడం పైన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు.. ట్రైనింగ్ ఇచ్చినటువంటి సాయినాథ్ ను అభినందించారు.



# రాష్ట్రపతి నుంచి ఎన్‌పిఎ అవార్డు స్వీకరించిన కలెక్టర్

## - మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో ఉత్తమ పంచాయతీగా చిల్లపల్లి

## - 65లక్షల నగదు బహుమానం గెలుచుకున్న చిల్లపల్లి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. 2022-23వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది. గ్రామంలో ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్‌లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వశక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నాకు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసేందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామంగా ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చిల్లపల్లి గ్రామానికి 65లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్‌లో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీరబుచ్చయ్య, జడ్పి సిఈఓ నరేందర్, డిఆర్‌డిఓ రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషాసూరి, డిపిఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాంకిషోర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




# జాతీయ అవార్డుకు ఎంపికైన మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు, డిహెచ్‌పిఎస్ నేత మద్దెల దినేష్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బిఎస్ఎ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ నెల 15న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా దినేష్‌కు ఈ అవార్డు అందజేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ తెలిపారు. అవార్డు ఆహ్వాన లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతం, రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, పెద్దపల్లి జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ అధ్యక్షులు బాదె వెంకటేశం తదితరులున్నారు.

# నెలాఖరు లోపు 80లక్షల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల వివరాలు సేకరించాలి

## - రాష్ట్ర రెవెన్యూ, సమాచారా, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

## - పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు చర్యలు

## - కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరులోగా సంపూర్ణంగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచా, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్ తదితర అంశాలపైజిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా వేడుకలు జరిపిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ప్రారంభించుకున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తులలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలను ఎటువంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సిఎస్ అధికారులకు ఊచించారు. డిసెంబర్ 14న జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మోడల్‌స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కెజిబివిలలో 40శాతం డైట్ ఛార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ గ్రూప్ 1, 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15, 16 తేదీలలో రెండు సెషన్స్ లలో జరుగుతాయని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలలో అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలేశ్వర్, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సమష్టి కృషితోనే ఉత్పత్తి, ఉత్పాదకత సాధ్యం

## - సింగరేణి ఆర్జీ I జిఎం డి.లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సమాలోచనలు చేసి ఒక నిర్ణయంతో వాటిని అమలు చేసి, ఉద్యోగుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవడం వల్ల సింగరేణి సంస్థపై అంకిత భావం ఏర్పడి, సమష్టి కృషి ఫలితంగా ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడం సాధ్యమని ఆర్జీ 1 డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిలో మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశాన్ని జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మొదటి, రెండవ షిఫ్ట్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీడిపార్ట్‌మెంట్ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు, వాటి పని తీరు గురించి వివరించారు. ఈ సంవత్సరం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవాల్సిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోషం, ఏరియా ఇంజనీర్ డివి రావు, ఐఈడి ఏజిఎం ఆంజనేయులు, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎస్ఓఎం రమేష్ బాబు, కాలరీ మేనేజర్ అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ప్రేరణనిచ్చిన ప్రత్యేక సెషన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త...

జగిత్యాల పట్టణం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, బ్రాంచ్ 1 లో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక సెషన్ విద్యార్థుల అభివృద్ధికి గొప్ప ప్రేరణగా నిలిచిందని ఈ కార్యక్రమంపై పాఠశాల ప్రిన్సిపాల్ టి.సచిన్ ప్రశంసల వర్షం కురిపించారు.ఈ మేరకు జగిత్యాల పట్టణ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సచిన్ మాట్లాడుతూ..ఆలస్యాన్ని తగ్గించడం, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం, మరియు మంచి అలవాట్ల గురించి చర్చించడం విద్యార్థుల కోసం అంశాలును వివరించారు. విద్యార్థులకు స్పష్టమైన దిశను మరియు ప్రేరణను అందించిన ఈ అంశం ప్రత్యేకంగా ప్రభావవంతంగా ఉంటుందన్నారు. నాయకత్వ లక్షణాలు మరియు పెద్దల పట్ల గౌరవం వంటి అంశాలను ప్రోత్సహించడం పాఠశాల విలువలకు అనుగుణంగా ఉందన్నారు.నిజ జీవిత స్పూర్తిదాయక కథల ప్రస్తావన విద్యార్థులకు ఆకర్షణీయంగా మారిందన్నారు.ఈ సెషన్ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అంశాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఏజిఎం రాజు ,కో..జయరాజ్ , నాగరాజు, డీన్ శ్రీనివాస్ ,కిరణ్ , తదితరులు పాల్గొన్నారు.



# బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ లో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడె న్షియల్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు శ్రీమతి కటారి రేవతి రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు అక్కడ ఉన్న హాస్టల్ పరిసరాలను గమనించి వారికి కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది మూడు రోజులకు ఒకసారి కూరగాయలు తీసుకోమని హాస్టల్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో సంభాషించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం జగిత్యాల్ లోని కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ని కలిసి సందర్భంలో గమనించిన విషయాలు సూచనలు తెలియజేశారు ఈ సందర్భంలో బాగంగా కటారి రేవతి తో పాటు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్. బోనగిరి నరేష్ జగిత్యాల సిడిపిఓ మమత సూపర్వైజర్ శ్రీమతి పవిత్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కనగర్తిలో పశు వైద్య శిబిరం

కొనరావుపేట, ప్రభాతవార్త.



మండలంలోని కనగర్తి గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో గర్భకోశ వ్యాధులకు, పశువుల్లో సాధారణంగా వచ్చే వ్యాధులకు చికిత్స అందించి మందులు అందజేశారు. పశువులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం డెయిరీ మేనేజర్ రవీందర్, జెడి ప్రేమ్‌కుమార్, కనగర్తి డెయిరీ చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి, సూపర్ వైజర్ రాములు, సాగర్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి అండెం రాజిరెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆలోచనలను విద్యార్థులు అలవర్చుకోవాలి

**- కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ ఆలోచనలను విద్యార్థులు అలవర్చుకోవాలని కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం జడ్పీహెచ్ఎస్‌లో మూడు రోజుల పాటు జరుగనున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక, ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తమ వ్యక్తిగత అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాధికారి డి.మాధవి మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనటం వల్ల నాయకత్వ లక్షణాలు అలవటంతోపాటు స్నేహితులతో కలిసి మెలిసి ఉండటం నేర్చుకుంటారని అన్నారు. డిఎల్‌బివిపిలోని ఏడు ఉప అంశాల్లో 241, డిఎల్ఇపిసిలో 71 ఎగ్జిబిట్స్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలలో మన జిల్లా విద్యార్థులు గతంలో రాణించి, సాధించిన అవార్డుల వివరాలను తెలిపారు. అంతకు ముందు ఎన్టీపీసీ పాఠశాల విద్యార్థినీలు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకట్టుకుంది.



ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలిపాక సుజాత, రామగుండం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మోహన్, మండల విద్యాధికారులు టి.విమల, కె.ఎకాంబరం, స్వర్ణలత, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గైడ్ టీచర్స్, బాల శాస్త్రవేత్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు పెంచి అవకాశం కల్పించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు మరిన్ని పెంచి నిరుద్యోగ ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా కళాకారులు కోరారు. ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కవి, గాయకులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో పాటల పల్లకిలో 32 గంటలు దగా పడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పని చేసిన కళాకారుల కోసం సాంస్కృతిక సారథి ఏర్పాటు చేసి 550 మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించిందని, ఆ నియామకాల్లో చాలా అవకతవకలు జరిగాయని, ఎంతో మంది అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని, నిజమైన కళాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసిన కళాకారులుకు రెండవ విడతలో ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ నెరవేర్చకుండానే ప్రభుత్వ దిగిపోయిందని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయిన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 12, 13న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూండ్ల రాజన్న, బుర్రగడ్డ రవి, పిట్టల రమేష్, బందెల సంపత్, సింగరేణి సదానందం, కలవేణి రాణి, బండి రమాదేవి, శ్రీనివాస్, మహమ్మద్ రజాక్, పొలవేని శ్రీను, దాసరి శ్రీనివాస్, ఉగ్గె తిరుపతి, బియ్యాని తిరుపతి, ఎదుల్ల బాబు, గోస్కుల రమేష్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ధర్మ సేవా రత్న అవార్డు అందుకున్న అయ్యప్పదాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.




అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ ధర్మ సేవా రత్న అవార్డు అందుకున్నారు. ఇటీవల ముంబైలోని శంకరాలయంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా మహా రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ద్వారా తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక ఆధ్యాత్మిక ధర్మా ప్రచారాలు చేస్తూ, గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానాలు, సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను ఆయనకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, తెలంగాణ సభ్యులు జనగామ తిరుపతిలు అవార్డు అందుకున్న అయ్యప్ప దాస్‌ను అభినందించారు.

## పాలక వర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రంగారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు, వైస్ చైర్మన్ క్యాతం దశరథ్, డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించి, అభినందనలు తెలిపారు.

## చిన్న చిన్న కారణాలతో కార్మికులపై యాజమాన్యం వేధింపులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




చిన్న చిన్న కారణాలతో కార్మికులపై సింగరేణి యాజమాన్యం వేధింపులకు పాల్పడుతూ భయబ్రాంతులకు గురి చేస్తుందని ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీ ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కన్వీన్స్ సదుపాయం లేక పని స్థలాలకు లేటుగా వెళ్తే లేటుగా వచ్చారని వేతనాలలో కోత విధించడం సమంజసం కాదని అన్నారు. మాన్ పవర్ తక్కువగా ఉండటం, గడువు తీరిన యంత్రాల స్థానంలో నూతన యంత్రాలను కొనుగోలు చేయకపోవడం, స్పేర్ పార్ట్స్ అందుబాటులో లేకపోవడం యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి వేధింపులకు పాల్పడితే ప్రమాదాలే తప్ప ఉత్పత్తి రాదని, ఇప్పటికైనా వేధింపులు మానుకోవాలని అన్నారు. అనంతరం సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు అక్రమ్, దశరథం గౌడ్, ఆకుల రాజిరెడ్డి, కొంగర రవీందర్, వేడుగుల రవీందర్ తదితరులున్నారు.

## రాత్రి 10గంటల్లోపే షాపులు మూసివేయాలి

**- పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న పాన్ షాపులను రాత్రి 10గంటల లోపే మూసివేయాలని పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ సూచించారు. పాన్ షాప్ యాజమానులతో పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎసిపి జి.కృష్ణ మాట్లాడారు. పట్టణంలో రాత్రి వేళల్లో తిరుగుతున్న ఆకతాయిలు, యువకులకు అడ్డు కట్ట వేసే ఉద్దేశ్యంతో పట్టణంలో ఉన్న పాన్ షాపులను రాత్రి 10గంటల లోపే మూసివేయాలని సూచించారు. ఎలాంటి నిషేధిత మత్తు పదార్థాలు అమ్మడం కానీ, హుక్కా పాయింట్‌లు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణంలో రాత్రి వేళల్లో ఆపరేషన్ చబూత్ర నిర్వహిస్తూ పట్టణంలో రాత్రి వేళల్లో తిరుగుతున్న ఆకతాయిలను పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## సందిగ్ధతకు సమాధానం భగవద్గీత

**- గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి, సందిగ్ధతకి సమాధానం భగవద్గీతని, ఈనాటికి, ఏనాటికి ప్రమాణాంగా భగవద్గీత నిలుసు ్తందని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో గీతా జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహానికి గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్‌లు ఈ సందర్భంగా పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేసిన పలువురు విజ్ఞాన శాస్త్రవేత్తలు సైతం తమ ఆవిష్కరణలకు ప్రేరణ భగవద్గీతలోని కొన్ని వాక్యాలేనని చెప్పడం, భగవద్గీత గొప్పతనాన్ని తెలియజేస్తుందని అన్నారు. అనంతరం ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపిన పూరెళ్ల హన్విత, కొమురవెల్లి కార్తీక్‌లకు చైర్మన్ దంపతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చూపడంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయురాల్లు సృజన, శాంత లక్ష్మి, రాజమణిలను శ్రీనివాస్ రజనీ దేవి దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్‌డికి టిబిజికెఎస్ నూతన ఫిట్ కమిటీ పరిచయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 షావల్ అండ్ డ్రిల్ సెక్షన్‌లో నూతనంగా ఎన్నికైన టిబిజికెఎస్ ఫిట్ కమిటీని హెచ్ఓడి జనార్ధన్‌కు యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ బుధవారం పరిచయం చేశారు. అనంతరం కార్మికుల సమస్యలపై దృష్టికి తీసుకు వచ్చారు. టిబిజికెఎస్ యూనియన్ ఎల్లప్పుడూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి సహకరిస్తుందని అన్నారు. పరిచయం చేసుకున్న వారిలో నూతనంగా నియాకమైన ఫిట్ కమిటీ సలహాదారు కొప్పుల శ్రీనాథ్, ఫిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శులు గెల్లు సదయ్య, ప్రవీణ్ రావు, సెక్షన్ ఇన్‌ఛార్జిలు లింగారెడ్డి, రాజమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట కొమురయ్య, వెన్నం సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందు కుమార్, మంత్రి రవీందర్, కొత్తపల్లి రాజేశం, బి.అశోక్, బి.రాములు, ప్రభాకర్ రెడ్డి, బాలరాజు ఉన్నారు.

## రక్షణ వారోత్సవాలు ఒక సమీక్ష లాంటిది

**- జిఎం హెచ్ఆర్‌డి హబీబ్ హుస్సేన్**

**- వికెపిలో వార్షిక రక్షణ పక్షోత్సవాలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రక్షణ వారోత్సవాలు ప్రతి సంవత్సరం మనం మరిచి పోకుండా గుర్తు చేసేందుకు ఒక సమీక్ష లాంటిదని జిఎం హెచ్ఆర్‌డి, ప్రోగ్రాం కన్వీనర్ హబీబ్ హుస్సేన్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో సింగరేణి స్థాయి 55వ రక్షణ పక్షోత్సవాలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిఎం హెచ్ఆర్‌డి, ప్రోగ్రాం కన్వీనర్ హబీబ్ హుస్సేన్, ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ కెహెచ్ఆర్ గుప్తా హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించారు. అ నంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి, రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. అనంతరం రక్షణలో ప్రతిభ కనబరిచి ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, మల్టీడిపార్ట్‌మెంటల్ టీం సభ్యులు ఎజిఎం కనకయ్య, ఎస్ఈబి బి.చంద్రశేకర్, సర్వే అధికారి బి.దేశాయి. ఎస్ఎస్ఓ రెహమత్ అలీ, టి.సత్యనారాయణ, కె.అమర్నాథ్ తదితరులున్నారు.

# ప్రపంచ స్థాయికి తెలంగాణ క్రీడాకారులు ఎదగాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త** తెలంగాణ క్రీడాకారులు ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్ పోటీలను ఏర్పాటు చేశారని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికృష్ణ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయిలో నిర్వ హించిన సీఎం కప్ పోటీల విజేతలకు ఆయన బహుమతులను అందజేసి మాట్లాడారు. గ్రామస్థాయిలో క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్స హిస్తుందని అన్నారు .స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే నాయకత్వ లక్షణాలు కూడా అలవాడ తాయని తెలిపారు. క్రీడలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొత్తూరి మహేష్ , పట్టణ కౌన్సిలర్లు పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టే అశోక్ , మండల అభివృద్ధి అధికారి ఆర్ వేణుగోపాల్ రావు మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ ఎస్సై గొల్లపల్లి అనూష కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు తిరుపతి గౌడ్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గీర్వాణి విద్యాలయంలో గీతా జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త.

పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గీతోపదేశం భగవద్గీతలో ఏ విధంగా ఉంటుందని పలు ప్రదర్శనలు నిర్వహించారు అవగాహన కల్పించారు. కాలగమనంలో మరుగునపడిన నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మన పూర్వీకులు ప్రసాదించిన అద్భుతమైన భగవద్గీతను నేటితరం వారు మరచిపోయిన పరిస్థితుల్లో మహా జ్ఞానాన్ని నేటి విద్యార్థులకు ప్రబోధించేలా నేటి గీతా జయంతి ఉత్సవాలలో అలరించిన కృష్ణార్జునుల గీతోపదేశ సన్నివేశం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు చొప్పదండి పట్టణంలో నీ గీర్వాణి విద్యాలయం పాఠశాల యాజమాన్యం. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపెల్లి విజయ లక్ష్మి సాంబయ్య కుటుంబ సభ్యులు 1,18,116/రూపాయలు ,చెట్టిపెల్లి కళావతి దామోదర్ కుటుంబ సభ్యులు 18,115/ రూపాయలు ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కోరు కుంటున్నాం. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధి లో భాగ స్వాములు కావాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్య నారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎలిగేటి రాములు, ఐట్ల మల్లేశం, మామిడాల నిరంజన్, చెట్టిపెల్లి వెంకటేష్, దండె లింగన్న, దూస రాము, మల్లేశం, రమేశ్, ప్రకాష్ స్వాములు ఉన్నారు.

## సరస్వతి ఆలయ వార్షికోత్సవానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్స వానికి విరాళాలను అందజేసి భక్తులు చాటుకున్నారు ఏ మేరకు కరీంనగర్ పట్టణంలోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ, ఢిల్లీ జూనియర్ కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి 35వేల నగదును, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు డోలి రాజయ్య 10000 వేల నగదును ఆలయ నిర్వాహకులు సింహాచలం జగన్మోహన్ స్వామి గుర్రం ఆనంద రెడ్డి లకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్స వాలను నిర్వహిస్తున్నామని తెలిపారు భక్తులు సహకరించాలని కోరారు మూడు రోజులపాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు దాతలు ముందుకు వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అంద జేత

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం మ్యా దంపల్లి గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన దొనకొండ లింగయ్య అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం మండల బిజెపి నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు, అంతేకాకుండా ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులు తోపాటు నగదు రూ,3 వేల ను అందజేశారు, కార్యక్రమంలోవోద్నాల నరేష్,తిరుపతి,కొత్తూరు స్వామి తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని విమర్శిస్తే పుట్టగతులు ఉండవు

**చొప్పదండి ప్రభాతవార్త** తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎవరైనా విమర్శిస్తే వారికి పుట్టగాథలు ఉండాలని మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోడేటి విద్యాసాగర్ అన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఎంతో నైపుణ్యంతో ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం పార్టీ రంగుతో వారికి అనుకూలంగా ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ గీతాన్ని కూడా ఆమోదం తెలిపారని అన్నారు.ఎవరైనా ప్రభుత్వ రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు



# చొప్పదండి వార్త

## హరికృష్ణను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికి చెందిన ఎస్ వి జె సి విద్యాసంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ ను చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ ఘనంగా సన్మానించారు .ఈ మేరకు ఆయన 18వ సారి అయ్యప్ప మాల ధారణ చేసుకోగా ఏర్పాటుచేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని గురుస్వామి సింహాచలం హరికృష్ణ ను ఘనంగా సన్మానించారు. 18 సంవత్సరాల నుండి అయ్యప్ప మాల వేయడం భక్తికి నిదర్శనమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ చైర్మన్ బొడిగ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు

## నేడు మల్యాల లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మల్యాల ఫీడర్ లో మెరుగైన విద్యుత్ సరఫరా అందిం చే న్ దుకు గాను ఈనెల 12న లైన్ల మధ్యలో అంతరాయంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించనున్నందున గురువారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ దయానంద్ తెలిపారు, దీనివలన మల్యాల టౌన్ లో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు,

## ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళ కు వేదికైన మానస ఎక్సలెన్స్ స్కూల్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త....** జగిత్యాల జిల్లా కేంద్రంలో గల మానస ఎక్స్ లెన్స్ స్కూల్లో ప్రైమరీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళా బుధవారం అత్యంత ఆహ్లాదకరంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను హస్తకళ నైపుణ్యంతో తయారు చేసిన వివిధ కళారూపాలను మరియు చేతిపనులను ప్రదర్శించారు. ఈ మేళాలో పెయింటింగ్‌లు, కాగితపు ఆకృతులు, మట్టి బొమ్మలు, వాల్ పెయింటింగ్స్ ,వాల్ హ్యాంగింగ్స్, ఫోటో ఫ్రేమ్స్ ,ఫ్లవర్ బొకేలు ,ఫ్లవర్ పాట్స్,మాస్కులు, గ్రీటింగ్ కార్డ్స్ ,ఆట వస్తువులు, డ్రాయింగ్స్ , గాజు బొమ్మలు,బర్డ్ నెస్ట్, కాగితం పూలు, డెకరేటివ్ ఐటమ్స్ ,చిత్రాలు నగలు, కలర్ బాటిల్ డెకరేషన్, ప్లాస్టిక్ ఐటమ్స్, పెన్ పెన్సిల్ స్టాండ్స్ ,పేపర్ బ్యాగ్స్, ప్లాస్టిక్ పూలు, రంగు కాగితాలతో బొమ్మలు,క్లాత్ ప్యారెట్స్ మరియు వృత్తి ఆధారిత పలు కళాకృతులను ప్రదర్శించడం జరిగింది.పిల్లల సృజనాత్మకతను చూసి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రజిత రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను ప్రోత్స హించడమే కాకుండా, వారిలోని సృజనాత్మకతకు వెలికి తీసేందుకు ,ఆత్మ విశ్వాసంను పెంపొందించేందుకు మరియు దైనందిన జీవితంలో గల నిరుపయోగమైన వస్తువులను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చుకోవడానికి పిల్లలకి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ముఖ్యపాత్ర పోషించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరన్ రావు మరియు మోనికారావులు అభినందించారు.

## గ్రామస్తుల అండతో నిరుపేద యువతి వివాహం

**జగిత్యాలరూరల్ప్రభాతవార్త.** జగి త్యాల మండలం రూరల్ గ్రామం అనంతారం గ్రామస్తులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించి అంగరంగ వైభవంగా పేదింటి అమ్మాయి పెళ్లి జరిపించారు వివాహ వేడుకలో ఏమాత్రం లోటు లేకుండా ఘనంగా తమ గ్రామ ఆడపడుచు వివాహం దగ్గరుండి జరిపించారు గ్రామస్తులంతా కలిసి తమకి తోచినంత సాయాన్ని అందజేశారు పెళ్లికి అవసరమయ్యే సామగ్రితో పాటు ఇతరత్రా ఖర్చులన్నీ గ్రామస్తులే భరించారు ఫోటోగ్రాఫర్ షామియానాలు బ్యాండ్ మేళం వంట సామాగ్రి సైతం ఉచితంగానే అందజేశారు గ్రామస్తుల సాయంపై యువతి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

# దేవాదాయ శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

**- బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి**
**- రాజన్న ఆలయం ముందు బిజెపి నిరసన**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజారజేశ్వర స్వామి కోడెల అక్రమ తరలింపు విషయంలో దేవాదాయ శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు డిమాండ్ చేశారు. కోడెల అక్రమ తరలింపు విషయంపై బిజెపి ఆధ్వర్యంలో రాజన్న ఆలయం ముందు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడెల అక్రమ తరలింపు విషయంలో తమకు ఎలాంటి సంబంధం లేదని ఇఒ చెప్పడం, నేను ఎవరికీ సిఫారసు చేయలేదని స్వయాన దేవాదాయ శాఖ మంత్రి చెప్పడం జరిగిందని తెలిపారు. కానీ గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో మాదాసు రాంబాబు అనే వ్యక్తిపై కేసు నమోదు అయ్యిందని, అక్కడి పోలీసుల విచారణలో తను వేములవాడ దేవాలయం నుంచి కోడెలు తెచ్చుకున్నానని చెప్పడం జరిగిందని, స్వయానా దేవాదాయ శాఖ మంత్రి సిఫారసు లేక పై వారి అనుచరుడైన మాదాసు రాంబాబు 66 కోడెలను అక్రమంగా తీసుకెళ్లడం, దానిలో దాదాపు 28 కోడెలు గోవధశాలకు అమ్ముకోవడం ఇలాంటి సంఘటన చాలా హేయమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే దేవాదాయ శాఖ మంత్రిని బర్త్ రఫ్ చేయాలని, సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన దేవాదాయ అధికారులను సస్పెండ్ చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పూర్తి విచారణ జరిపి రాజన్న ఆలయ పవిత్రతను, హిందువుల, భక్తుల మనోభావాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిసె మనోజ్, రేగుల రాజకుమార్, నామాల శేకర్, కోరెపు నరేష్, ఖమ్మం పృథ్వీ రాజ్, బండి నరేష్, కోరేపు వెంకటేష్, శ్రావణ్, నగేష్ తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గుంటి మమత ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చులకు సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా 28,500 రూపాయల చెక్ మంజూరు అయ్యింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మమతకు చెక్‌ను అందజేశారు. వైద్య ఖర్చులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, సహకరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషాకు ఈ సందర్భంగా లబ్ధిదారురాలు మమత కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఎక్కల దేవి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నందు గౌడ్, బైరగోని శ్రీనివాస్, దయాకర్, బర్కం పరశురాములు, చిగుర్ల దేవయ్య, చిగుర్ల పర్శరాం, పోచయ్య, దేవయ్య, సంజీవ్, సురేంద్ర బాబు, చీటి సత్తయ్య రావు, నాయక్ తదితరులున్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి భూమి పూజ

**-ఎన్నారై మోతె రాములు ఆలయ నిర్మాణానికి విరాళం**

చందుర్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త:



చ్తందుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుక దేవి ఆలయం సమీపంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం గ్రామస్తులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి ఆలయ నిర్మాణ నికి ప్రముఖ ఎన్నారై మోతె రాములు 10 లక్షల 16 వేల రూపాయలు విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చారు, అలాగే మల్లికార్జున స్వామి విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చారు,అయ్యప్ప సేవా సమితి వారు, మేడలమ్మ,కేతమ్మ విగ్రహాలు,ప్రముఖ వ్యాపారవేత్త లింగాల మల్లయ్య శివలింగం నంది విగ్రహాలు, గ్రామ మాజీ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ గణపతి విగ్రహాలను అందజేస్తున్నారని తెలిపారు, అలాగే ఆలయ నిర్మాణంలో అవసరం అయిన ధ్వజస్తంభం , ఇతర నిర్మాణాలకు గ్రామస్తులు భక్తులు తమకు తోచిన సహాయం అందజేయవలసిందిగా కోరారు. గత కొన్ని సంవత్సరాల గ్రామ ప్రజల కోరిక అయినా మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామంలోని అన్ని కులాల వారి సహకారంతో నిర్మించుకోవడం శుభ పరిణామం అన్నారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, నాయకులు పులి సత్యం, మోతే రాములు, మర్త సత్తయ్య, లింగాల మల్లయ్య, సిరికొండ శ్రీనివాస్, కుమ్మరి మల్లయ్య, బత్తుల కమలాకర్,కత్తి తిరుపతి, పులి నారాయణ, గంగాధర్, సుద్దాల నరసయ్య అన్ని కులాల సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పోచమ్మ ఆలయ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలి

చందుర్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పోచమ్మ ఆలయ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ కు బండపల్లి గ్రామానికి చెందిన ఎండీ సమీయోద్దీన్, అంబాల శ్రీకాంత్, గం పపవన్, తీపీరెడ్డి లక్ష్మారెడ్డిలు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. పోచమ్మ గుడి దేవాలయానికి ఉన్న 4 ఎకరాల భూమికి హద్దులు నిర్ణయించాలని కోరారు, దేవాలయ భూమి అన్యాకాంత్రం కాకుండా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తే దేవాలయ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపైనే ఉందని గ్రామ యువకులు తెలిపారు, ఆర్ ఐ, సర్వేయర్ హద్దులు నిర్ణయించి న్యాయం చేస్తామని తాహసిల్దార్ తెలిపారు.

## మీడియా పై దాడి చేసిన మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

విచక్షణ మరచి, విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వేములవాడ టీఎస్ జేయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గున్నాల నరేష్, ఉపాధ్యక్షులు దూస రాజేందర్, ఏనుగుల శ్రీనివాస్, జుట్టు మల్లేశం, తాటిపల్లి నరసింహస్వామి, కార్యవర్గ సభ్యులు తెలిపారు. కవరేజ్ కు వెళ్లిన వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులపై దాడికి దిగిన సినీ నటుడు మోహన్ బాబుపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల భద్రతకై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జర్నలిస్టులపై దాడిని ఖండించిన వేములవాడ ప్రెస్ క్లబ్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ వేములవాడ ప్రెస్ క్లబ్ (టియుడబ్ల్యూజె,ఐజేయు), 143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ మహేష్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో జి. రజితకు వినతి పత్రాలను అందజేశారు. సినీ నటుడు మోహన్ బాబు కుటుంబాల తగాదాల వల్ల మీడియా కవరేజ్ కు వెళ్ళిన పాత్రికేయులపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. మోహన్ బాబును అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హింగే శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు మ్యాన శ్రీనివాస్, టివి 9 బుజ్జన్న, పంపరి శంకర్, పారువెళ్లి శ్రీనివాస్, కలీం పాష, సాయిబాబా, తూప్‌కారీ శ్రీనివాస్, పరశురాములు, జిల్లా దాడుల నివారణ కమిటీ కన్వీనర్ కొక్కుల శ్రీనివాస్, బావండ్ల బాబు, ఏంఏ మన్నాన్, జోర్రిగల రవీందర్, ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు పాశం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, నేరెళ్ల కమలాకర్, దెబ్బేటి ప్రవీణ్, కృష్ణారెడ్డి, విష్ణు, ఆసిమ్ ఖాన్, మహేష్, శ్రీరామోజు వేణు, ఎంఏ. ఇమ్రాన్, పంపరి నాగరాజ్, పుట్ట దీపక్, సోహెల్, ప్రసాద్, శ్రీధర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఉన్నారు.



# వేములవాడ వార్త

## నేడు చందుర్తిలో అయ్యప్ప మహా పడిపూజ

చందుర్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలోని గురువారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప గురు స్వాములు డిష్ రాజు, షిరిడి మల్లేశం లు బుధవారం తెలిపారు, అయ్యప్ప స్వామి మహ పడిపూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావాలని వారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా డిసెంబర్ 12వ తేదీన గూడెం గుట్ట గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమచారి చేతుల మీదుగా మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాలాధారణ స్వాములు, పెద్ద ఎత్తున భక్తులు పాలుపంచుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణ పరిధిలో ఎవరైనా అక్రమాలకు, బెదిరింపులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ హెచ్చరించారు. భూమిని ఒక వ్యక్తికి అమ్మి అదే భూమిని ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి మరో వ్యక్తికి అమ్మి బెదిరింపులకు పాల్పడిని సిరిసిల్లకు చెందిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. కరీంనగర్‌లోని అశోక్ నగర్‌కు చెందిన బొద్దుల రాంనారాయణ వేములవాడలోని నంది కమాన్ ప్రాంతంలో సిరిసిల్ల అంబేద్కర్ నగర్‌కు చెందిన సిరిగిరి రమేష్ దగ్గర 2004 సంవత్సరంలో 200 చదరపు గజాల స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ చేసుకోగా, గత నెల రోజుల క్రితం అతను తన ప్లాట్ వద్దకు వెళ్లగా సిరిగిరి రమేష్ ఫోర్జరీ డాక్యుమెంట్లు ఉపయోగించి వేరే వారికి తన భూమిని విక్రయించాడని, దీంతో సిరిగిరి రమేష్‌ను ప్రశ్నించగా తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడుతానని బెదిరించాడని, అతని ప్లాట్ అతనికి కావాలంటే తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని బెదిరించాడని, దీంతో రాం నారాయణ లక్ష రూపాయలు ఇచ్చాడని, మరల మరో 50వేల రూపాయలు ఇవ్వాలని బెదిరించాడని, లేకుంటే తనని, తన కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించాడని రాంనారాయణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని సిరిగిరి రమేష్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. సిరిగిరి రమేష్ చేతిలో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎక్కడ పని చేసిన మంచి పేరు తెచ్చుకోవాలి

**- ఉద్యోగికి బదిలీ సహజం - ఎంఇఓ మురళీ నాయక్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఉద్యోగి ఎక్కడ పని చేసిన పని చేసిన చోట మంచి పేరు తెచ్చుకోవాలని ఎంఇఓ మురళీ నాయక్ అన్నారు. కొనరావుపేట మండలంలోని వెంకట్రావ్‌పేట ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్లిన నాంపల్లి కనకయ్య, ఉపాధ్యాయులు తాడూరు శ్రీనివాస్, వంగర లక్ష్మి ప్రసాద్, చెదల వరకళకు బుధవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మురళీ నాయక్, మాజీ సర్పంచ్ మంతెన సంతోష్ ఎడ్డి, ఎంపిటిసి పల్లె మంజూల రవీందర్ రెడ్డిలు బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎంఇఓ మురళీ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీ సహజమని, ఇక్కడ వారు అందించిన సేవలు ఎనలేవని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పెన్నులను, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు 10వేల మైక్ సెట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేశం తదితరులున్నారు.



# మాట ఇచ్చాడు.. నిలబెట్టుకున్నాడు

**ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచాడు. గ్రామంలోని ప్రజల మన్ననలు పొందుతున్న రేండ్ల కుమారస్వామి దంపతులు.**

**రామగిరి ప్రభాతవార్త :**





నేటి సమాజంలో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు మైకు దొరికితే చాలు చెవులకు మాత్రమే ఆనందం కలిగించే విధంగా మాటలకే కానీ చేతల రూపంలో లేని నీతి సూక్తులు,వేదాంతాలు పలికే ఈ రోజుల్లో ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం,వారి గురించి ఆలోచించే వ్యక్తులు ,ఎలాంటి పదవులు లేకుండా నిస్వార్థంగా సేవలు చేయడం అలాంటి వ్యక్తులు ఈ రోజుల్లో అతి తక్కువ అనే చెప్పవచ్చు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన రేండ్ల శారద కుమారస్వామి దంపతులు వారి గ్రామంలో గత కొంతకాలంగా ఎవరి కుటుంబంలో ఏ కష్టం వచ్చినా, ఎవరు ఆపదలో ఉన్నా , వారికి తెలిసిన మరుక్షణమే ఆపదలో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడంలో అందరికంటేముందు వరుసలో ఉండి వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, వారికి ధైర్యాన్ని నింపి,కొంత ఉపశమనం కలిగించే విధంగా ఆదుకుంటూ వస్తున్నారు. ఇప్పటికే చాలా కుటుంబాలకు నిత్యవసర సరుకులు, జీవనం కొనసాగడానికి, ఉన్న చదువులకై, వైద్య చికిత్సల నిమిత్తం ఆర్థిక సహాయ సహకారాలు చేస్తూనే ఉన్నారు రేండ్ల దంపతులు. ఈ క్రమంలోనే కల్వచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర నరేందర్ తన రెండు కిడ్నీలు, రెండు కళ్ళు కోల్పోయి గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని తన నివాసంలో మార్చి 6 తారీఖున అనారోగ్యంతో బాధపడు తున్న నరేందర్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయలతో పాటు 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా రానున్న రోజుల్లో నరేంద్ర కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ,వారి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి తప్పకుండా తనమంతు సహాయ సహకారం అందిస్తానని ఆరోజు తెలిపాడు. ఈ సందర్భంలో భాగంగా ఇదే సంవత్సరం డిసెంబరు 11వ తారీకు బుధవారం చంద్రశేఖర్ నరేందర్ అనారోగ్యం మరింత క్షీణించి తన నివాసంలో తెల్లవారుజామున మృతి చెందాడు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం నరేందర్ చనిపోయిన విషయం తెలిసిన వెంటనే రేండ్ల కుమారస్వామి అంత్యక్రియల కోసం 5000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించి,అదేవిధంగా వారి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నత చదువులకై సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు. గ్రామంలోని ప్రజలకు, ఏ కుటుంబంలో ఎవరికైనా, ఎలాంటి ఆపదలో ,ఇబ్బందుల్లో ఉన్నా వెంటనే వారికి తనకు చేతనైన విధంగా నిస్వార్థంగా సేవ చేయడం కోసం సహాయ సహకారాలు అందిస్తున్న రేండ్ల శారద కుమారస్వామి దంపతులను గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పరామర్శ

**ప్రభాతవార్త, పెగడపల్లి:**



మండలంలోని సుద్ధ పెల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పట్టభద్రులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐయితర వేణి లక్ష్మణ్ తండ్రి రాయలింగు, కోటగిరి గంగాధర్ అమ్మమ్మ బుధవ్వ అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బతకపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, సుద్ధపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు సింగసాని విజయలక్ష్మి స్వామి, నాయకులు శ్రీరామ్ అంజయ్య, రాచకొండ తిరుపతి, లక్ష్మణ్, ఆశయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరకు పోటెత్తిన భక్తులు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



కోరిన కోరికలు తీర్చే మల్లికార్జున స్వామి దొంగ మల్లన్న స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా బుధవారం మూడవ వారం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద వచ్చిన తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామివారికి పుష్పాలంకరణ చేసిన అర్చకులు టి రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా విద్యాధికారి రాము స్వామి వారిని దర్శించుకున్నారు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్ లో నిలబడి స్వామి వారి దర్శనం చేసుకున్నారు అనంతరం బోనం తీసి స్వామివారికి నైవేద్యం సమర్పించి ఆలయ ప్రాంగణంలో పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు అందర్నీ చల్లంగా చూడాలని మొక్కుకున్నారు. టికెట్ల ద్వారా 56వేల ఆదాయం వచ్చినట్టు ఆలయ ఇ వో విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్టి కొండూరి శాంతయ్య తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు గొల్లపెల్లి ఎస్ఐ చిర్ర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## జి.యం.కార్యాలయంలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం

**రామగిరి ప్రభాతవార్త:**



సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ3 ఏ.పీ.ఏ ఏరియా జి.యం. కార్యాలయ ఉద్యోగులకు బుధవారం నాడు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు. జి.యం. కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశా నిర్దేశం జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హోదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఏదో ఓ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్ర శేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, బి.వి.సత్యనారాయణ, నాగేశ్వరరావు, కె.ఐలయ్య, రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మంథని వార్త

## కృతిమ గర్భాదారణ వల్ల మేలు జాతి ఆడదూడలు

**- మచ్చుపేటలో ఉచిత పశు వైద్య శిబిరం**

**ముత్తారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త.**



కృతిమ గర్భాదారణ వల్ల మేలు జాతి ఆడదూడలు జన్మిస్తాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్ వైజర్ రాఘవ ఆధ్వర్యంలో మండలంలోని మచ్చుపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 38 గర్భకోశం వ్యాధి చికిత్సలు, 2 కృత్రిమ గర్భాదారణ, 36 దూడులకు నట్టల నివారణ మందులు, 21 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ పాడి రైతులకు కృత్రిమ గర్భాదారణపై అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భాదారణ వల్ల అధిక పాలు ఉత్పత్తి అవుతాయని, మేలు జాతి దూడలు జన్మిస్తాయని తెలిపారు. సూపర్ వైజర్ రాఘవ మాట్లాడుతూ గోపాల మిత్ర ద్వారా 90శాతం ఆడదూడలు జన్మించే వీర్యం అందుబాటులో ఉందని, దీని విలువ 675 రూపాయలు ఉంటుందని, కానీ పాడి రైతులకు సబ్సిడీపై 250 రూపాయలకే, ముర్రా, సాహివాల్, గిర్, హెచ్ఎఫ్, జెర్సీ జాతులు వీర్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎ రేఖారాణి, గోపాల మిత్రులు సారయ్య, రాములు, పశు సంవర్ధక సిబ్బంది వెంకటేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

## బీబీకే ఆద్వర్యం లో దుప్పట్లు పంపిణీ

**గొల్లపెల్లి, ప్రభాతవార్త :**



పేదలకు సాయ మందించడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి అన్నారు. జగిత్యాల లోని శివ గాయత్రి,విశ్వ గాయత్రి వృద్ధ ఆశ్రమంలో ఏర సాని శ్రావణ్ కుమార్ జన్మదిన సందర్భంగా భీమ్ రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ( బి బి కే ) ఆధ్వర్యంలో 70 మంది నిరుపేదలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆశ్రమాల్లో ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ పలు సేవా కార్యక్రమాలద్వారా ఎంతోమంది యువతకు బి బి కే ఫౌండర్ బొమ్మెన కుమార్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆయన పేదలకు చేస్తున్న సేవల పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో బి బి కే ఫౌండర్ బొమ్మెన కుమార్ మాధవి దంపతులు, వృద్ధాశ్రమ అధ్యక్షులు ఎలుమిల్లి సత్తయ్య,సూర్యం,శ్రీకాంత్, మేనేజర్ రోహిణి,ఎలగందుల రూపేష్, ముక్తామని తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్

**బుగ్గారం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం లోని పలు గ్రామాలలో వివాహా కార్య క్రమంలో పాల్గొని వధూ వరులను ఆశీర్వధించారు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్‌తో పాటు బుగ్గారం మం డలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి

### -- మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ అయాజ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 12,23,24,25,26,27 వార్డులలో స్వయంగా కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్ పర్యటించారు. సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి సర్వే పనులు ఆన్ లైన్ లో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, మహేష్ తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చొద్దు... కలియదున్నండి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆబాది జమ్మికుంట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా



యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే కొయ్యలను రైతులు దహనం చేస్తున్నారు. గత రెండేళ్లుగా ఊరూరా ఇదే ప్రక్రియ జరుగుతోంది. రెండో పంట వేసేందుకు వీలుగా వాటిని రైతులు తగలబెడుతున్నారు. దీంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి నిస్సారంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం వల్ల 10 కిలోల కార్బన్ మోనాక్సైడ్ తో పాటు 1400 కిలోల కార్బన్డయాక్సైడ్ గాలిలో కలుస్తోందని, దీంతో వాయు కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కొయ్యలను కాల్చే సమయంలో మంటలు చుట్టుపక్కల పొలాలకు అంటుకుంటున్నాయి. గత ఏడాది ఒక రైతు చనిపోయారు. రైతులు వరి కోశాక కొయ్యలను కాల్చడం అన్ని విధాల నష్టదాయకం కాబట్టి వరి కొయ్యలు భూమిలో కుళ్ళి పోయేలా కలియదున్నాలని రైతులకు అవగాహన కలిపిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కొమురయ్య, రవీందర్, విద్యార్థినిలు వాసవి, ప్రవళిక, మోనిక, నవ్య, నిషిత, పావని, ప్రగతి, సాత్విక పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి-- ఎంపిడివో

కమలాపూర్, ప్రభాత వార్త:

గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో గుండె బాబు కోరారు. బుధవారం కమలాపూర్ మండలంలోని ఎంజెపి బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణం నందు సీఎం కప్ 2024 క్రీడా కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో మండల పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, విశిష్ట అతిథులు తహశీల్దార్ సురేష్, సీఐ హరికృష్ణ, ఎంపీఓ రవి, ఎంఈఓ రాం కిషన్ రాజు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాబు మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ పేరు అన్ని రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు, క్రీడల వివరాలను వారు వివరించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. క్రీడలలో స్నేహపూర్వక వాతావరణం, విద్యార్థులు, యువతతో అలవాటు కావాలని కోరారు. శారీరక, మానసిక ధారుడ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, ఎంజెపి బాయ్స్ స్కూల్ ప్రిన్సిపల్ రవీందర్, ఎంజెపి గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపల్ సౌజన్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కమలాపూర్ మండల ఆటో యూనియన్ అధ్యక్షులుగా మేడిపెల్లి రాజు ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని జై హనుమాన్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షులుగా మేడిపెల్లి రాజు, ఉపాధ్యక్షులుగా మోటం ఆశోక్, కొండా రాజు, ప్రధాన కార్యదర్శి మంద రాజు, సహాయ కార్యదర్శిగా ఇనుముల చంద్రమౌళి, కోశాధికారి జనగాని బిక్షపతి, కార్యవర్గ సభ్యులు మోటం చింటు, దాసరి ధనుంజయ్, వీరకుమార్, పెరుమండ్ల రాజు, కొయ్యడ బాబు, ఎండి హాజీమీయా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తక్కల్లపల్లి సత్యనారాయణ ను నూతన కమిటీ తీర్మానించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తక్కళ్లపల్లి సత్యనారాయణను నియమించారు. అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.... తన ఎన్నికకు సహకరించినందుకు యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సభ్యులకు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు.



## యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఘన్ముకుల మోడల్ స్కూల్ లో అబ్కారి శాఖ




ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్కారి ఎస్ఐ సౌమ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచాన్ని, సమాజాన్ని పట్టి పీడిస్తున్న అంశం మత్తు పదార్థాల వినియోగం అని అన్నారు. అందువలన విద్యార్థులు మత్తు పదార్థాలకి బానిసలు కాకుండా యువత బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిటిడి బోర్డు మెంబర్ నర్సిరెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు (టిటిడి బోర్డు మెంబర్) నన్నూరి నర్సిరెడ్డి ని బుధవారం హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. పార్టీలకు అతీతంగా అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనసున్న వ్యక్తి నర్సిరెడ్డి అని, తిరుమల శ్రీవారి ఆశీస్సులతో వారు చేపట్టిన పదవికి పూర్తి న్యాయం చేయాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి చంద్రశేఖర్, అల్లెపు విజయ్, ఆకునూరి అజిత్, కమటం సందీప్ తదితరులు ఉన్నారు.



## మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు దాడిని ఖండించిన టీడబ్ల్యూజేఫ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతి, కుడితాడు బాపురావు లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉన్న మీడియాకు జవాబుదారిగా ఉండాల్సిన వ్యక్తులు అసహనంతో భౌతిక దాడులకు పాల్పడడం సరైంది కాదని పేర్కొన్నారు. సమాజానికి వాస్తవాలు చెప్పడం కోసం పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో పనిచేస్తారని, అలాంటి మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబు మీడియా కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబుపై కేసు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## 14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

ఈ నెల 14న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస




సూచించారు. రాజీమార్గం రాజామార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షిదారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చని సిపి తెలిపారు. జ్యుడిషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది రాజీపడ దగిన కేసులను గుర్తించి ఇరు వర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీపడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని సిపి తెలిపారు.

## సిఎం కప్ మండల స్థాయి పోటీలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

సిఎం కప్ కొనరావుపేట మండల స్థాయి పోటీలు ధర్మారం గ్రామంలో బుధవారం కొనసాగాయి. ఖోఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో ఈ సందర్భంగా ఆట పోటీలను నిర్వహించారు. ఖోఖో పోటీల్లో ధర్మారం గ్రామ జట్టు మొదటి బహుమతి గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మురళీ నాయక్, ఎంఎసి డైరెక్టర్ వెంగల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులున్నారు.




# కొల్వాయి సహకార సంఘంలో భారీ అవినీతి జరిగిందా..?

**సంఘంపై వచ్చే డబ్బులని స్వాహా చేస్తున్న వారెవరు..?**

**యువరైతు ఆరోపణలు నిజామేనా ..?**

**నిజానిజాలు ఏంటనేది అధికారులే తేల్చాలంటున్న రైతులు**

ప్రభాతవార్త బీర్పూర్ :




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని కొల్వాయి సహకార సంఘంలో భారీ అవినీతి జరిగిందని, తాళ్ళ ధర్మారం గ్రామానికి చెందిన యువరైతు ఎలుమ మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తన వేదనను తెలియజ స్తున్నారు. వివరాల్లోకి వెళితే తాళ్ల ధర్మారం గ్రామంలో వడ్లబీటిలో వర్షం కొట్టిందంటే వడ్ల బీట్ అంత వర్షం నీరు చేరుతుందని వర్షం నీరు నిలవకుండా ఉండటానికి కనీసం ఒక 25 వేలు సహకార సంఘం తరఫున ఖర్చుపెట్టి వడ్లబీటిలో మట్టి పోయించలేకపోయారని, వడ్లబీటీ లో సమస్య గురించి తెలుపుతే తమ వద్ద నిధులు లేవని పేర్కొంటున్నారని యువరైతు తెలిపారు. కోల్వాయి సహకార సంఘం కింద ఉన్న గ్రామాలలో ప్రతి సంవత్సరం వడ్ల అమ్మకం ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతున్నప్పటికీ ఆదాయం మొత్తం స్వాహా చేస్తున్నారని ,రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామాలలో వడ్ల బీట్ల గురించి మందు బస్తాల గోడౌన్ల గురించి పట్టించు కోవట్లేదని రైతుల కోసం పట్టించుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి తెలుపుతున్నట్టు వీడియో తీసిన యువరైతు తమ గ్రామ మనోవేదనను సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. యువరైతు పోస్ట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రజలకు కోల్వాయి సహకార సంఘం లో జరుగుతున్న చర్యలపైన అనుమానాలు మొదలయినాయి. నిజంగానే కొల్వాయి సహకార సంఘంలో భారీ అవినీతి జరిగిందా..?సంఘంపై వచ్చే డబ్బులని స్వాహా చేస్తున్న వారెవరు..?యువరైతు ఆరోపణలు నిజామేనా ..? అని చుట్టుపక్కల గ్రామాలలో రైతులు ప్రజలు తీవ్రంగా చర్చించుకుం టున్నారు.అసలు ఈ యువరైతు ఆరోపణలన్నీ నిజాలేనా నిజానిజాలు ఏంటనేది తేల్చాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని రైతులు పేర్కొంటున్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాలయం ఆకస్మిక తనిఖీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పెద్దూర్ మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాల యాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయం ఆవరణ స్వచ్చత, పరిశుభ్రతను అలాగే స్టోర్ రూంలోని బియ్యం, కూరగాయలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాలు వారు పరిశీలించారు. విద్యార్థుల కోసం ఆహారం సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యాలయం ఆవరణ స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సిద్ధం చేసే ఆహార పదార్థాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.



కుక్, సహాయకులు నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని అన్నారు. అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలి

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరు లోగా పకడ్బందీగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవం కార్యక్రమం, సంక్షేమ హాస్టల్స్ తనికి , తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా నిర్వహించిన వేడుకలకు మరియు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన నందులకు జిల్లా కలెక్టర్లను, అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలి పారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకు న్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీలలో,మున్సిపాలిటీలలో,కార్పొరేషన్లల ో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తు లలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లా డుతూ, గ్రూప్ 1 గ్రూప్ 3 పరీక్షలను విజయ వంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15,16వ తేదీలలో 2 సెషన్స్ లలో జరుగుతాయని అన్నారు.పరీక్షా కేంద్రాలకు అభ్యర్థుల సకాలంలో చేరుకునేలా ముందుగానే విస్తృత ప్రచారం జిల్లాలలో కల్పించాలని, పరీక్ష సమయాలు , గేటు ఏ సమయంలో మూసి వేస్తాం వాటి అంశాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జగిత్యాల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా,అడిషనల్ ఎస్పీ భీమ్రావు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గౌతమ్ రెడ్డి జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ఎస్సీ వెల్ఫేర్ రాజకుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కస్తూరిబా గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అస్వస్థత

**-పాఠశాల ను సందర్శించిన అధికారులు**

సారంగాపూర్ ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలో చలి తీవ్రతతో ,రక్త హీనత , వాతావరణము లో మార్పుల వల్ల ఆరుగురు విద్యార్థినులు అస్వస్థత గుర య్యారు. చలికి వణుకుతుండగా స్కూల్ సిబ్బంది వీరిని చికిత్స నిమిత్తం 108 ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు., వైద్యాధికారులు మాట్లా డుతూ ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడానే ఉందని అన్నారు పాఠశాల పరిసర ప్రాంతాలను ,వంట గది నీ వేరువేరుగా ,జిల్లా అధికారులు ,జిల్లా విద్యాధికారి రామ్, జిల్లా సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రఘు వరన్,విద్యాధికారి ప్రదీప్,ఉప వైద్యాధికారి శ్రీనివాస్,ఎంపిడిఓ గంగాధర్, తహసీల్దార్ జమీర్ ఎంఇఓ కిశోర్ పరిశీలించి విద్యార్థినుల తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# సీసీ కెమెరాలు నిఘా నేత్రాలుగా ఎంతగానో పని చేస్తాయి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



సీసీ కెమెరాలు నిఘా నేత్రా లుగా ఎంతగానో పని చేస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. బోయిని పల్లి మండలం కొదురుపాక గ్రామంలో కరీంనగర్ నుండి సిరిసిల్ల వెళ్ళు ప్రధాన రహదారిలో సీసీ కెమె రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటును జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పరిశీలించి గ్రామపంచాయతీ కార్యాలయంలో వాటిని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.... సీసీ కెమెరాలు నిఘా నేత్రాలుగా ఎంతో గాను పనిచేస్తాయని, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఇతర నేరాలకు అడ్డుకట్ట వేయడానికి ఎంతో గాను పని చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో కలిసి కొంత సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సిఐ, బోయినిపల్లి ఎస్ఐ పృధ్వీధర్ గౌడ్, మాజీ ఎంపిటిసి బండి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాలగోని వెంకటేశ్వర్లు గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెంజర్ల బాలమాలు, కత్తెరపాక రవీందర్, కొనుకటి బాల్ రెడ్డి, నాగుల వంశీ గౌడ్, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు

**-సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



స్తుల్తానాబాద్ క్రీడలకు పుట్టి నిల్లు అని పెద్దపెల్లి ఎమ్మెల్యేవిజయ రమణారావు అన్నారు. బుధవారం సీఎం కప్ మండల స్థాయి కబడ్డీ, ఖో ఖో వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం క్రీడాకా రుడు కాబట్టి ఒక ఆలోచనతోని గ్రామస్థాయి నుండి క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు ఎదగాలని క్రీడలకు అత్యధిక మొత్తంలో బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నారని అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి ఫుట్బాల్ క్రీడాకారుడు , మక్కువతోని రెండు శాతం రిజర్వేషన్ కూడా మన క్రీడాకారులకు ఇవాళ ఉద్యోగాలలో కేటాయించడం సంతోషమన్నారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, స్పోర్ట్స్ అధికారి సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ ,కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్యా, కుమార్ కిషోర్, కందుకూరి ప్రకాష్, రఫీక్, మోబిన్ కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు

### స్వర్గీయ బిరుదు జ్ఞాపకార్థం క్రీడల పోటీలు....

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ బిరుదు రాజమల్లు జ్ఞాపకార్థం వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో తెలంగాణ పోటీలు నిర్వహించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సీఎం కప్ మండల స్థాయి సమావేశంలో అన్నారు. స్వర్గీయ బిరుదు రాజమల్లు క్రీడా కారుడని క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించేవాడని బిరుదు యాదిగా పోటీలను జనవరిలో నిర్వహిస్తామని అన్నారు.

## తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమి ఆక్రమించిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:
తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమి ఆక్రమించిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్ చేయడం జరిగిందని వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... వేములవాడకు చెందిన పుల్లూరు ఆంజనేయులు కి తిప్పాపూర్ శివారులో రెండు ఎకరాల భూమిని గతంలో తిప్పాపూర్ కు సర్పంచ్ గా పనిచేసిన వ్యక్తి యొక్క భర్త దుర్గం పరశురాములు, శివపురం చంద్రశేఖర్, శివపురం వినయ్ మరికొంత మంది కలిసి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి అతని భూమిని వేరే వారి పేరు మీద తప్పుడు రిజిస్ట్రేషన్ చేయగా పుల్లూరి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారని తెలిపారు. బుధవారం నిందితుల్లో ఇద్దరు అయినటువంటి గోలి శ్రీనివాస్, కదిరి మహిపాల్ లను రిమాండ్ కు తరలించడం జరిగిందని పట్టణ సిఐ తెలిపారు.

## టివి జర్నలిస్ట్‌పై దాడి సరికాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.
టివి జర్నలిస్ట్‌పై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సరైంది కాదని గోదావరిఖని ప్రెస్‌క్లబ్ తీవ్రంగా ఖండించింది. హైదరాబాద్‌లోని జల్‌పల్లిలో మంగళవారం రాత్రి సినీ నటుడు మోహన్‌బాబు ఇంటి వద్ద జరిగిన సంఘటనను కవరేజ్ చేయడానికి వెళ్లిన టివి9 జర్నలిస్ట్ రంజిత్‌పై మోహన్‌బాబు దాడి చేయడాన్ని గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాం సుందర్, ఉపాధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్, గసికంటి రవీందర్, మామిడి కుమారస్వామి, విలాసాగరపు శ్రీనివాస్, కోశాధికారి గద్దం శ్యాం కుమార్, సీనియర్ జర్నలిస్ట్‌లు ఎం.వంశీ, జక్కం మారుతి, అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, కోల లక్ష్మణ్, జక్కం సత్యనారాయణ, ఎ.రవీందర్ రెడ్డి, దయానంద్ గాంధీ, డి.మాధవ రావు, కె.చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, కెవిస్ వాసు, ఇజ్జగిరి సమ్మయ్య, జీవన్ బాబు, పి.బిక్షపతి, పాలకుర్తి విజయ్ కుమార్, గోలి సమ్మిరెడ్డి, బైరం సతీష్, మామిడి సత్యానారాయణ, డి.చంద్రశేకర్, గంట రవీందర్, మూల శంకర్, మ్యాజిక్ రాజా ఖండించారు. మంచు మనోజ్‌తోపాటు జర్నలిస్ట్‌లు ఇంటిలోకి వెళ్లిన సమయంలో మోహన్‌బాబు టివి లోగోను చేతిలోకి తీసుకొని జర్నలిస్ట్‌పై దాడికి పూనుకున్నాడని, వార్త సేకరణలో ఉన్న జర్నలిస్ట్‌పై మోహన్ బాబు ఇలా వ్యవహరించడం సరైంది కాదని, జర్నలిస్ట్‌పై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్‌బాబుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా నేత్రదాత క్యాతం లక్ష్మి సంస్కరణ సభ

ఓదెల ప్రభాతవార్త.
ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత క్యాతం లక్ష్మి సంస్మరణ సభను ఓదెల లోని తన నివాసంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించినారు ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సలహాదారులు నూక రమేష్ చేతుల మీదుగా కుమారులు క్యాతం సత్యనారాయణ, రవీందర్ , కూతురు పద్మ మల్లయ్యలకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపినారు వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై శ్రవణ్ కుమార్, రమేష్,భీష్మాచారి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నేత్రదాత క్యాతం సత్యనారాయణ (భారత్ గ్యాస్) మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ఎందరో నేత్ర,అవయవ లేమి బాధితులకు కొత్త జీవితాలను ప్రసాదిస్తూ వైద్య పరిశోధనకు శరీరదానం చేయించడం గొప్ప విషయమని అన్నారు.సదాశయ ఫౌండేషన్ స్థాపించిన నాటి నుండి నావంతు సహకారం అందించడంతో పాటు తల్లి నేత్రాలు దానం చేయడం మా కుటుంబానికి ఎంతో తృప్తి నిచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్న స్వామి, క్యాతం మల్లేశం,మేరుగు సారంగం,క్యాతం వెంకటేశ్వర్లు,డాక్టర్ వెంకటేశ్వర్లు,నవీన్, ప్రసాద్,వినోద్. బుర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు.

చందుర్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త
చందుర్తి మాజీ ఎంపీపీ చిలు క పెంటయ్య జన్మదిన వేడుకలను హైదరాబాదులో తెలంగాణ భవన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఉమ్మడి జిల్లా కరీంనగర్ మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు, పెంటయ్యకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య మండల మైనార్టీ అధ్యక్షులు ఇస్మాయిల్ బీ ఆర్ ఎస్ నాయకులు కొమ్ము శంకర్, లక్కర్స్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న ఇసుక వేలం

రామగిరి ప్రభాతవార్త :
కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో గల ఒక ట్రాక్టర్ ఇసుకను ఈనెల12 వ తేదీన వేలం వేయనున్నట్లు తహసిల్దార్ వాసంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుకను బహిరంగ వేలంలో అమ్ముటగాను క్రింద పరచిన ప్రదేశం అనగా పోలీస్ స్టేషన్ కమాన్ పూర్ ఆవరణలో గల ఇసుక వేలం వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈనెల 12వ తేదీన గురువారం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వ్వేలవేయడం జరుగుతుందని ఆసక్తి గలవారు వారి యొక్క జీఎస్టీ లైసెన్స్ తో హాజరుకావాలని పేర్కొన్నారు. అలాగే నిర్ణయించిన ప్రకారం 500 రూపాయలు ధరావత్తు కట్టుటకు సిద్ధపడి హాజరు కావాల్సి ఉంటుందని ఆమె అన్నారు. అలాగే పాల్గొనేవారు రిటర్న్ కాపి సమర్పించవలెను, వేలం దక్కని వారికి వేలం ముగిసిన అనంతరం చెల్లించిన పైకమును రసీదు తీసుకొని సొమ్ము తిరిగి ఇవ్వబడును అన్నారు. ఎక్కువ పాట పాడిన వారికి సరుకు స్వాధీనపరమట జరుగునని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని ఆమె తెలిపారు.

## ముగిసిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలు

రామగిరి ప్రభాతవార్త:
స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని , కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ పోటీల్లో బెల్లంపల్లిమందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం 1 2, రామగుండం 3 భూపాలపల్లి, మణుగూరుఇల్లందు, కార్పోరేట్‌కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

-ఆర్ జి త్రీ, ఏ ఎల్ పి జి.యం.లు

రామగిరి ప్రభాతవా ర్త
ఈనెల 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సంబంధిత గనుల, విభాగాల అధికారులతో బుధవారం జి.యం.కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో అదేవిధంగా వివిధ గనులు, విభాగాల్లో నిర్వహించాల్సిన సింగరేణి దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై దృష్టి సాధించి వేడుకలు విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం లు జి. రఘుపతి, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వై.వి. శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు కె.చంద్రశేఖర్, రాజేంద్ర కుమార్, కాశీ విశ్వేశ్వరరావు, కె.ఐలయ్య, పి.రాజారెడ్డి, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, వివిధ గనుల విభాగాధిపతులు, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్త:
సింగరేణి సంస్థ రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం3 ఏరియా ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల్లో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు బుధవారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 16 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బిసీలను సంఘటితం చేయాలి

-బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మ స్వామి

పెద్దపల్లి ప్రభాతవార్త :
పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల గ్రామాలలో బీసీలను సంఘటితం చేసి బీసీల అభివృద్ధికి పాటుపడాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మ స్వామి అన్నారు. ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాగంటి కొండయ్య, మండల ఉపాధ్యక్షులు వెన్నం రమేష్, ప్రధాన కార్యదర్శి కాల్వ కుమార్ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా కొమ్మ స్వామి పాల్గొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిసి కమిటిలు వేసి బిసీలను సంఘటితం చేస్తూ,బిసిల బలోపేతానికి పాటుపడాలని అన్నారు. జనాబాలో 50 శాతంకు పైగా ఉన్న బీసీలు విద్య ,ఉద్యోగ, రంగాల్లో వెనుక బడి ఉన్నారని ,వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు.బిసీలకు రాజకీయ రంగాల్లో జనాబా ప్రాతిపదికన వాటా కొసం చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.బీసీల హక్కుల సాధనె తమ ధ్యేయమని అన్నారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మ స్వామిని,మండల అధ్యక్షుడు సాగంటి కొండయ్య, ఉపాధ్యక్షులు వెన్నంరమేష్ , ఎఎంసి డైరెక్టర్ అలువాల రాజేశం ,ప్రధాన కార్యదర్శి కాల్వ కుమార్, దొంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులను పిల్లల మర్రి నర్సయ్య, లైసెట్టి రాములు , వేల్పుల శంకర్ సన్మానించారు .అనంతరం బిసి కమిటిని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా పిల్లల మర్రి నర్సయ్య, లైసెట్టి రాములు, వేల్పుల చంద్రశేఖర్, అలువాల రాజేశం, అధ్యక్షులుగా లైసెట్టి తిరుపతి, ఉపాధ్యక్షులుగా పాలకుర్తి బాపన్న, పుట్ట కొమురయ్య, ప్రధాన కార్యదర్శులు వేల్పుల శంకర్, కలివేని స్వామి, కోశాధికారి ముత్యాల సంతోష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

